VISALAANDHRA Phone No. 75301

★★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 351 | విజయవాడ 18—4—1977 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

ఉచితంగా మీకో పుస్తకం!!!

ముచ్చటైన మూడు రంగులలో ఆకర్షణీయంగా ముద్రింపబడి భగవత్స్వరూపుడైన ఏసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన బోధలు తెలిపే ఓ అందమైన పుస్తకం మీరు ఉచితంగా పొందదలచుకుంటే. మీ చిరునామా మాకు ఈరోజే తెలుపండి. పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి మీకా పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము.

ఫార్ కార్నర్స్
పోస్టుబాక్స్ నెం. 315 విజయవాడ-2
FarCorners

కార్మికవర్గకోర్కెలదినంగా 'మేడే'

ఎ. ఐ. టి. యు. సి. పిలుపు

హైదరాబాద్ ఏప్రిల్ 17

కార్మికులను ఆందోళనకు గురిచేస్తున్న తక్షణ సమస్యలపై గ్రామీణ ప్రజాతీకరంతో కలిసి "మేడే"ను సామూహికంగా కోర్కెల దినంగా పాటించాలని కార్మిక వర్గానికి ఎ ఐ టి యు సి. పిలుపిచ్చింది.

సి డి ఎస్, ఉపసంహరణ, రోత పెట్టిన మొత్తం తిరిగి చెల్లింపు. 8 33 శాతం కనీస బోనసు పునరుద్ధరణ. జీవితభీమా బోనసు ఒప్పందాన్ని రద్దుచేసే చట్టం ఉపసంహరణ మూతపడిన, లాకౌట్ చేసిన ఫ్యాక్టరీల పునః ప్రారంభం. రహస్య బ్యాలెట్ ప్రాతిపదికగా నూతన పార్టీగ్రామిక సంఘాలకు వ్యవస్థకై డిమాండ్ చేయాలని తెలిపింది.

ప్రభుత్వ రంగాన్ని మరింత పటిష్టం చేసి విస్తరించాలన్న డిమాండ్‌ను కార్మికవర్గం పునరుద్ఘాటించింది గత దశకంలో ప్రభుత్వ రంగం మాంతంపలియమైనప్పుడు పై విలిచింది.

ఫలితంగా జాతీయార్థిక వ్యవస్థ స్వావలంబనాన్ని పటిష్టం చేసింది.

బహిష్కృత తక్షణావసరం

భారత దేశంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమ పథన బలీకరణలో ఒకటి దీని అనైక్యత. జాతీయ ట్రేడ్ యూనియన్ కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఉండడం రాష్ట్రాన్ని కారణంగా కార్మికవర్గ హక్కులు, డిమాండ్ల సాధనకు ట్రేడ్ యూనియన్ ఉద్యమ బహిష్కృత అత్యంత తక్షణావసరమవుతుంది.

పూర్తిగా నూతన రాజకీయ పరిస్థితిలో కార్మిక వర్గం ఈ ఏడాది మేడే ఇరవై కుటుంబాలలో కేంద్రంలో జనతా పార్టీ అధికారంలో కొచ్చింది. సాంతంత్ర్యానంతరం కాలంలో కాంగ్రెసు పార్టీ ప్రజావ్యతిరేకంగా తక్షణ సమస్యలకు ముందుంచు తుంది.

అలీన విధానం, దాని సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావం సోవియట్ తదితర సోషలిస్టు దేశాలతో స్నేహ సహకారాలు వంటి అంగీకృత జాతీయ విధానాలను పటిష్టం జేయాలని కార్మికవర్గం ఆరోజు ఏలుపిస్తుంది.

విముక్తి పోరాటాలకు తోడ్పాటు

అంతర్జాతీయ కార్మికవర్గ సంఘీభావ దినమయిన మే దినోత్సవాన దక్షిణాఫ్రికాలో జాత్యహంకారం, జాతి వివక్షతకు వ్యతిరేకంగా సాగుతున్న విముక్తి పోరాటాలకు భారత కార్మికవర్గ సంఘీభావాన్ని ఎ ఐ టి. యు సి పునరుద్ఘాటిస్తోంది సామ్రాజ్యవాదం, యూదు దురహంకారాలకు వ్యతిరేకంగా అరబ్ ప్రజల పోరాటానికి, సొంత రాజ్యం కోసం పాలస్తీనా ప్రజల పోరాటానికి పెట్టుబడిదారీ దేశాలలో తమ హక్కులు ప్రయోజనాలను పణంపెట్టి, పెట్టుబడిదారీ సంక్షేమం పరిష్కరించడానికి వ్యతిరేకంగా ద్రవ్యోల్బణం నిరుద్యోగానికు వ్యతిరేకంగా పాటు కార్మికవర్గ పోరాటాలకూ సంఘీభావం ప్రకటిస్తోంది.

సోషలిస్టు ప్రజానీకానికి శుభాకాంక్షలు

పోషణం, కమ్యూనిజం దోపిడీ పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం లేని నవ సమాజాన్ని నిర్మిస్తూ, ప్రపంచ శాంతికి పెట్టని కోటగా నిలిచిన సోవియట్ తదితర సోషలిస్టు దేశాల శ్రామిక ప్రజలు, ట్రేడ్ యూనియన్‌కు సోదర శుభాకాంక్ష అందజేస్తోంది.

దేశంలో సాధ్యమైన ప్రతిచోటా ఇతర ట్రేడ్ యూనియన్ కేంద్రాలతో, శ్రామిక ప్రజానీకంతో ముఖ్యంగా వ్యవసాయ కార్మికవర్గంతో కలిసి పెద్దత్తున మేడే జరపాలని కార్మికులు, ట్రేడ్ యూనియన్ లకు ఎ. ఐ టి. యు సి. పిలుపిస్తోంది.

మహానది డెల్టాలో నూనె అన్వేషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

మహానదిడెల్టా ప్రాంతంలో నూనె, గ్యాస్ అన్వేషణకు ప్రాతిపదికగా వివరాలతో కూడిన పథకాన్ని రూపొందించేందుకు ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఆయిండ్) నెక్టార్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది

ఒక నెలలోనే తమ కంపెనీ ఈ నమూనా కై కేంద్రానికి వివేదిక అందచేయగలదని ఓ.ఎ.ఎల్. వర్గాలు వెల్లడించాయి

నూనె అన్వేషణ కార్యక్రమాలకు అవసరమయ్యే రిగ్గును కొనుగోలుచేసే విషయమై చర్చలు జరపడానికి ఈ కంపెనీ ప్రధాన అధికారి త్వరలో అమెరికా వెళ్లవచ్చునని కూడా ఆ వర్గాలు తెలిపాయి.

యుగోస్లావియాలో అలీన సభ

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 17

ఈ సంవత్సరాంతంలోగా యుగోస్లావియాలో అలీనదేశాల సభ జరగనున్నది.

ఈ సభ ఏర్పరిచే ఆర్థిక నిపుణుల సంఘం నూతన ఆర్థిక వ్యవస్థకై అన్వేషణ సాగిస్తుంది. కొలంబో పథకం అమలును సభ చర్చిస్తుంది. ఏడాదిలోగా ఆర్థిక నిపుణుల సభ జరపాలని ఇటీవల ఢిల్లీలో జరిగిన అలీన బ్యూరోసభ నిర్ణయించింది. ఆ నిపుణుల సభలో అలీనదేశాల కేంద్ర బ్యాంకు నిపుణులు, ఆర్థిక మంత్రులు పాల్గొంటారు.

రాజస్థాన్ విద్యుత్ మంత్రి ఫెరారో

జైపూర్, ఏప్రిల్ 17

రాజస్థాన్ విద్యుత్ మంత్రి శ్రీ హీరాలాల్ దేవపురాను విద్యుత్ ఉద్యోగులు నిన్న అరగంటలపాటు ఘెరావ్ చేశారు.

పోలీసులు సర్దిచెప్పడంలో విఫలమైన తర్వాత "తాళం" చేసుకుని మంత్రిని ఒక గదిలో తీసి కెళ్ళారు.

బోనస్ చెల్లింపు, వేతనాల పెంపు, వర్క్ చార్జ్ కాజువల్ ఉద్యోగుల పెన్షన్‌ను విద్యుత్ ఉద్యోగులు కోరుతున్నారు.

రాజస్థాన్ రాజ్య విద్యుత్ కర్మచారి సంఘ (ఐ.ఎన్.టి.యు.సి)కి చెందిన కొంతమంది ఆఫీసు బేరర్లు మంత్రి కార్యాలయంలో కూర్చుని ఉండగా వచ్చి కలుసుకున్నారు ఇవే డిమాండ్లు చేసిన ఇతర యూనియన్లతో కూడా చర్చిస్తానని మంత్రి చెప్పారట. ఆఫీసు బేరర్లు అవసరమైన ప్రదర్శకులు దీనికి ఒప్పుకోలేదు వారు నినాదాలు కొనసాగించారు.

చీకటి పడేసరికి పోలీసుబృందం వచ్చి దిగాక తాళాన్ని చేసుకోలేదు. సాయంత్రం 6 గంటలకు మరికొన్ని ట్రక్కులు, పోలీసు ఆఫీసర్లు, జిల్లా కలెక్టర్‌తో సహా వచ్చారు.

మహారాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా శ్రీ వసంతదాదాపాటిల్ ప్రమాణస్వీకారం

బొంబాయి, ఏప్రిల్ 17

మహారాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా కొత్తగా ఎన్నికైన శ్రీ వసంతరావు దాదాపాటిల్ నేడిక్కడ రాజభవన్‌లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

తాత్కాలిక గవర్నర్ శ్రీ కంరవాలా ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు.

అంతకుముందు శ్రీ ఎస్. బి. చవాన్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నూతన నాయకునిగా శ్రీ వసంతరావు దాదాపాటిల్ ఎన్నిక అయిన కారణంగా శ్రీచవాన్ తన రాజీనామా పత్రాన్ని తాత్కాలిక గవర్నరుకు అందచేశారు.

జీవిత సంగ్రహం

శ్రీ పాటిల్ వయస్సు 61 సంవత్సరాలు. సహకార ఉద్యమం అభివృద్ధికి ఆయన చాలా కృషి చేశారు.

ఆయనను అంతా దాదా (పెద్దన్న) అని పిలుస్తారు.

మహారాష్ట్ర పారిశ్రామికీకరణకు ఈయన గట్టి కృషి చేశారు.

1917 నవంబరు 14 న సతారాజిల్లాలోని వడ్డల గ్రామంలో పుట్టారు. 1940 సత్యాగ్రహ ఉద్యమంలో ఆయనకి అరుదుమాసాల పాటు జైలుశిక్ష విధించారు. క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా ఆయన రహస్య జీవితం గడుపుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించారు. ఒకసారి ఆయన తన అనుచరులతోపాటు 19 రైలుపెట్లు, మందుగుండు తీసుకుని పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు కాల్చారు. ఆయనకు టుబంలో తూటాదెబ్బ తగిలింది.

అరెస్టుచేసి 13 ఏళ్ళ జైలుశిక్ష విధించారు.

స్వాతంత్ర్యం ప్రకటింపగానే విడుదల అయ్యారు. అనంతరం ఆయన సహకార ఉద్యమ అభివృద్ధికి కృషి చేశారు.

విశిష్ట సహకార సంఘ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆయన మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా వ్యవహరించారు. ట్రేడ్ యూనియన్ రంగంలో కూడా కృషి చేశారు.

1972 లో వాయక్ మంత్రివర్గంలో ఇరిగేషన్ మంత్రిగా పనిచేశారు.

ఏప్రిల్ 23 నభవిష్యత్ కార్యాచరణ ప్రకటన

—శ్రీ నెడుంచెజియన్ వెల్లడి

మద్రాసు, ఏప్రిల్ 17

ఏప్రిల్ 23 వ తేదీన తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని గత శుక్రవారం నాడు కొంతమంది అగ్రనాయకులతో పాటు డి. ఎం. కె. కు రాజీనామా చేసిన పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన శ్రీ వి. ఆర్. నెడుంచెజియన్ నేడిక్కడ తెలియజేశారు.

శ్రీ నెడుంచెజియన్ ప్రకటనను ఆయనతో పాటు పార్టీకి రాజీనామా చేసిన మాజీమంత్రి శ్రీ కె. రాజారాం విలేకరులకు తదితర వివరించారు.

స్నేహితులను, సహచరులను సంప్రదించిన అనంతరం భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాన్ని ప్రకటిస్తానని శ్రీ నెడుంచెజియన్ చెప్పారని శ్రీ రాజారాం చెప్పారు.

కరుణానిధి ప్రభృతుల విజ్ఞప్తి

మద్రాసు, ఏప్రిల్ 17

పార్టీకి రాజీనామా చేయాలన్న నిర్ణయాన్ని పునః పరిశీలించ వలసిందిగా డి. ఎం. కె. వ్యవస్థాపక నాయకులు శ్రీ నెడుంచెజియన్‌కు పార్టీ అధ్యక్షులు శ్రీ కరుణానిధి, పార్టీ జిల్లా యూనిట్ల కార్యదర్శులు నేడు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కరుణానిధి అత్యవసరంగా ఏర్పాటు చేసిన జిల్లాపార్టీల కార్యదర్శుల సమావేశం పై పేరుకు విజ్ఞప్తిచేసింది. తిరిగి పార్టీలో చేరి ప్రధానకార్యదర్శిగా కొనసాగాలని శ్రీ నెడుంచెజియన్‌కు సమావేశం విజ్ఞప్తి చేసింది.

శ్రీ నెడుంచెజియన్‌తోపాటు రాజీనామా చేసినవారు, తమ రాజీనామాకు దారితీసిన నాయకత్వ సమస్య కాదని కొన్ని వ్యాఖ్యలు యిమిడి వున్నాయని నిర్దిష్టంగా పేర్కొన్నారని విజ్ఞప్తిలో తెలిపారు.

పార్టీ నిర్మాణంలో ఇలువంటి సమస్యలను చర్చించేందుకు వేదికలు వున్నాయని వాటిపై బహిరంగ చర్చ జరుగవచ్చునని తెలిపారు.

శ్రీ కరుణానిధి సభ్యులకు విజ్ఞప్తిని గౌరవించేస్తూ శ్రీ నెడుంచెజియన్ తదితరుల రాజీనామాలు పార్టీ వ్యవస్థను నిర్మూలించరాదని అన్నారు. శ్రీ నెడుంచెజియన్ రాజీనామా నిర్ణయంవల్ల పార్టీ అగ్రశ్రేణి నాయకులు వ్యధ చెందారని చెప్పారు.

ఆయన తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రెండుపార్టీలు మాత్రమేఉన్న దేశం ఎక్కడా లేదు

ద్విపక్ష విధాన ప్రతిపాదనపై శ్రీ బహుగుణ వివరణ

మద్రాసు, ఏప్రిల్ 16

రెండు పార్టీల వ్యవస్థ మంచిదైనదనీ, అయితే కొద్దిపాటి తేడాలున్నప్పటికీ దేశానికి జరగబోయే ప్రమాదమేమీ వుండదని కేంద్ర రసాయనాల మంత్రి, సి. ఎస్. డి. ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నిన్న ఇక్కడ పత్రికా సమావేశంలో అన్నారు.

అక్కడ రెండు పార్టీల వ్యవస్థ మంచిదే నని. అయితే బారతీలాంటి పెద్ద దేశంలో రెండు పెద్ద పార్టీల పద్ధతిలో కొద్ది పాటి మార్పులున్నప్పటికీ నష్టమేమీ వుండబోదని ఆయన అన్నారు.

మార్క్సిస్టుపార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ, అకాలిదళ్ డి. ఎం. కె, ఎ. ఐ. ఎ. డి. ఎం కె. లాటి పార్టీలను ఎలా విస్మరించడం? అని ఆయన అన్నారు.

ఏక పార్టీ వ్యవస్థ ఉన్న దేశాలున్నాయి. కానీ రెండే రెండు పార్టీలు గల దేశం మక్కువుందో చూడండి అని ఆయన ప్రశ్నించారు.

సి ఎస్. డి తన ప్రత్యేక ప్రతిపత్తిని నిలుపుకుంటుందా అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆ సమస్యపై గతంలో చెప్పిన దానికంటే ఇప్పుడు అదనంగా చెప్పేదేమీ లేదన్నారు.

జనతా, సి. ఎస్. డి ఆ సంబంధాలను ప్రస్తావిస్తూ "మేము, జనతాపార్టీ మంచి మిత్రులం" అన్నారు.

తమిళనాడు జనసభ ఎన్నికల్లో మీ పార్టీ పోటీచేస్తుందా? అన్న ప్రశ్నకు జవాబుగా ఆ విషయం తమ పార్టీ ఇంకా ఆలోచించ లేదన్నారు.

కాంగ్రెసు కుట్ర మురా (కాకస్)కు సన్నిహితంగా వున్న కొంతమంది సి. ఎస్. డి లో ప్రవేశించ మన్నారా? అని అడిగినప్పుడు సి ఎస్. డి ఎవర్నివడితే వారిని చేర్చుకోదని తాము ఇతికి వున్నంతి కాలం తమ పార్టీ పరిశుభ్రంగానే వుంటుందని ఆయన అన్నారు.

హాథీ కమిటీ నివేదికను తమ మంత్రిత్వ శాఖ వస్తుతం పరిశీలిస్తున్న దన్నారు. ఆ కమిటీ నివేదికపై తలెత్తిన వివాదం కారణంగానే శ్రీ కె ఆర్. గణేశ్‌ను రసాయనాల మంత్రిత్వ శాఖ నుంచి తొలగించడం జరిగిందని ఒక విలేకరి అనగా, "ఆ నివేదికను చిత్తశుద్ధితో పరిశీలించ గలనని నేను మీకు హామీ ఇవ్వగలను" అని ఆయన అన్నారు.

తమిళనాడు పరిస్థితిని ప్రస్తావిస్తూ తమిళనాడు చాలా కాలంగా రాజకీయాల్లో తలమునకలుగా వుంది. ఇప్పుడిక నిర్మాణ కార్యక్రమాలపై పూర్తి మనశ్శక్తియుక్తులను సంధిద్దాం. ఈనాడు తమిళనాడు నుంచి నడక నడుస్తున్నది, ఇది ముందుకెళ్ళాలి" అని శ్రీ బహుగుణ అన్నారు.

రెండు కళ్లు

జనతాపార్టీ సి ఎస్. డి. అన్నది ఒకే మనిషికున్న రెండుకళ్లు అని ఆయన అనంతరం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

"రెండుపార్టీల అవసరమేమిటని నన్ను కొందరు ప్రశ్నించారు. నేను చెప్పేందల్లా ఒకటే. దేవుడు మనకు రెండుకళ్లు ఇచ్చాడు. రెండుకళ్ల అవసరమేమిటి?" అన్నాడు ఆయన.

జనతా, సి. ఎస్. డి. ఉ కేంద్రంలో ఒకే సంస్థగా పనిచేస్తున్నాయన్నారు.

పార్లమెంటులో ఒకే పార్టీగా ఐక్య కృషి కొనసాగిస్తామని, ప్రజాతంత్ర శక్తులను పటిష్టం చేయడం కొనసాగిస్తామని, అలాగే కార్మికవర్గ ఉద్యమాన్ని పటిష్టం చేయడాన్ని దోపిడీకి గురయ్యే అన్ని వర్గాలను సమీకరించేటట్లు చేస్తామని ఆయన అన్నారు.

"మేము కాంగ్రెస్‌నుంచి బయటకు వచ్చింది అధికారం లోపాలు పంచుకునేందుకు కాదు. ప్రజలకు సేవచేయడానికి బయటకు వచ్చాం.

ప్రజలకు ప్రాథమిక స్వేచ్ఛలను పునరుద్ధరించేందుకు మేము బయటకు వచ్చాం" అన్నారు.

ఉన్నవారిమధ్య, లేనివారిమధ్య వ్యత్యాసం పున్నన్నాళ్ళూ తాము నిర్వర్తించవలసిన కర్తవ్యం అసంపూర్తిగా వుండనేవుంటుందని, సామాన్య మానవుడు సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందవలసి వున్నదని ఆయన అన్నారు.

మాజీ కేంద్రమంత్రి జనతాపార్టీలో చేరిక

అహమ్మదాబాద్ ఏప్రిల్ 17

కేంద్ర వ్యవసాయశాఖ మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ ప్రభుదాస్ పటేల్, బరోడా మునిసిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శ్రీ పానాలాల్ షాకపేలు జనతాపార్టీలో చేరినట్లు రాష్ట్ర జనతాపార్టీ కార్యదర్శి శ్రీ బహ్మకుమార్‌భట్ నిన్న తెలిపారు.

తాను ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరలేదని శ్రీ పటేల్ స్పష్టంచేశారని ఆయన అన్నారు.

ముప్పాళ్ల హరిజనులపై సాంఘిక బహిష్కరణ

బలహీనవర్గాల రక్షణకై కృష్ణాజిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 17

నందిగామ తాలూకా ముప్పాళ్ల గ్రామానికి చెందిన అగ్రకులాల వారు హరిజనులను సామాజిక, ఆర్థిక బహిష్కరణకు గురిచేస్తున్నారు.

నందిగామ బ్లాకు యూత్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పోలూరి పంజీవరావు పై మేరకు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు.

విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికైన శ్రీ గోడె మురహరి [లోక్‌సభ డిప్యూటీ స్పీకర్] నేడిక్కడ పై విషయం తెలిపారు.

ఆ విన్నపాలను పరిశీలించ వలసిందిగానూ రెండు వర్గాల మధ్య రాజీ కుదిర్చవలసిందిగాను తాను జిల్లా కలెక్టర్‌ను కోరానని ఆయన చెప్పారు.

హరిజనులు కాంగ్రెసుకు ఓటు చేశారని అగ్రకులాలలో అత్యధికులు జనతాపార్టీ మద్దతుదార్లని శ్రీ మురహరి అన్నట్లు సమాచార విలేకరి రాస్తున్నారు.

ఈ సందర్భంగా యిప్పటికే కొంతమందిని అరెస్టుచేసినట్లు కలెక్టర్ తనకు తెలిపారన్నారు.

ఈనెల 9 వ తేదీన హరిజనవాడపై అగ్రకులంవారు దాడులు జరిపిన ఘటనపై అరెస్టుచేశారు.

అగ్రకుల దుష్కృత్యములు హరిజనులకు వనల్లోంచి తినివేశారని వారికివ్వవలసిన వేతనాలు చెల్లించడానికి నిరాకరించారని చిల్లర షావుల వద్దకు వెళ్ళి హరిజనులకు ఆహార దాన్యాలు అమ్మవద్దని హెచ్చరించారని కలెక్టరుకు అందచేసిన ఫిర్యాదులో తెలిపారు.

ఈ బహిష్కరణ కార్యక్రమం హోటళ్లకు కూడా అమలు జరిపేలా చర్యతీసి లేదనడానికి వారు నిర్ణయించినట్లు తెలుస్తున్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ అక్రమాలను అరికట్టి హరిజనులకు సాయపడవలసిందిగా కూడా ఫిర్యాదులో కోరారు.

జనతాపార్టీ విజయంపై సినిమా

న్యూఢిల్లీ ఏప్రిల్ 17

బొంబాయికి చెందిన సినిమా నిర్మాత శ్రీ శ్యామ్‌బెల్ త్వరలో జనతాపార్టీ విజయానికి దారితీసిన పరిస్థితులను, "విపక్షత్వ పాలన" అరికట్టేయడంలో జయప్రకాశ్ నారాయణ్ నిర్వహించిన పాత్రను వివరిస్తూ చిత్రం నిర్మించదలుచుకున్నారు.

జనతాపార్టీ నాయకులు శ్రీ నానాజీదేశ్‌ముఖ్ సూచన మేరకు తాను ఈ సాహసం చేయబోతున్నానని ఆయన అన్నారు.

జయప్రకాశ్ ఇచ్చిన "సంపూర్ణవిప్లవం" పిలుపు కూడా తమ చిత్రంలో చోటు చేసుకుంటుందన్నారు.

దేశంలో భయోత్పాత వాతావరణాన్ని సృష్టించిన 'కాకస్' (కుట్రమురా) తర్కాలను కూడా చిత్రంలో చూపుతామన్నారు.

లోగడ ప్రభుత్వం నిషేధించిన తన సినిమాను నూతన ప్రభుత్వం రద్దుచేసిందనీ అది త్వరలో విడుదల కావచ్చునని చిత్ర నిర్మాత శ్యామ్‌బెల్ అన్నారు.

ఆఫ్రికన్‌లకు బ్రిటన్ అధికారంబదిలీ

రొడీషియా దేశభక్తియుత సంఘటన స్పష్టీకరణ

దార్ ఎస్సలాం, ఏప్రిల్ 17

జింబాబ్వే ప్రజలకు అధికారం బదిలీ చేసే ఉద్దేశం బ్రిటన్‌కు ఏకోశానా లేదని దేశభక్తి యుత సంఘటన ప్రకటించింది.

టాంజానియా రాజధానిలో వారం గురోజులపాటు జరిగిన ఈ సమావేశానికి జింబాబ్వే ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ (జాను) పీపుల్స్ యూనియన్ (జాపు) నాయకులు హాజరయ్యారు. రాబర్ట్ ముగాబే అధ్యక్షత వహించారు.

సమావేశం అనంతరము ముగాబే గత రాత్రి మాపుడో మొంబాసికి వెళ్లారు.

ఓవెన్ చర్చలు

బ్రిటిష్ విదేశాంగ మంత్రి డేవిడ్ ఓవెన్ నిన్న రొడీషియా రాజధానిలో ప్రధాని స్మిత్‌తో గంటన్నర చర్చించారు.

ఆదివారం అంగోలా నెళ్ళి అధ్యక్షుడు అగస్టినో నెటోతో చర్చిస్తానన్నారు.

రొడీషియా పై తిరిగి రాజ్యాంగబద్ధ పరిపాలన విషయమై వారంరోజులోగా బ్రిటన్ ఆమోదాలు నిర్ణయం చేస్తాయన్నారు.

అమెరికా వైఖరిపై కార్టర్

ఆఫ్రికావాసుల అమెరికా వైఖరి రూపొందించే బాధ్యత ఉపాధ్యక్షుడు వాల్టర్ మొండేలకు అప్పగిస్తామని అధ్యక్షుడు కార్టర్ నిన్న వాషింగ్టన్‌లో విలేకరుల బృందానికి తెలిపారు

రొడీషియాలో తెల్ల జాతి మైనారిటీ పాలన రాజీ జరిపే యత్నాలలో "తాత్కాలికంగా" బ్రిటన్‌కి నాయకత్వస్థానం వదిలి వేయగలమన్నారు

రొడీషియా నాంబియాలలో మెజారిటీ పాలన రావాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు

దక్షిణాఫ్రికాకు తట్టబడ్డ ప్రభుత్వమే ఉండవని సమర్థించారు దక్షిణాఫ్రికాను దూరంచేసుకోకూడదు తమ ఉద్దేశమన్నారు

ఆ ప్రాంతంలో సుస్థిరత్వ ప్రభావం కలిగించగల శక్తి దక్షిణాఫ్రికాకు ఉందని ప్రకటించారు

లుసాండా సభ

ఆదివారం అంగోలా రాజధానిలో ఆఫ్రికా రాజ్యాలు, అంగోలా, బోట్సవానా, మొజాంబిక్, టాంజానియా జాంబియా — సమావేశం జరుగుతుంది వీటి వైఖరి కీలకమయింది

ఈ సభ సమయానికే బ్రిటిష్ విదేశాంగ మంత్రి లుసాండా వెళ్తున్నారు.

బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్

ఢాకా, ఏప్రిల్ 17

బంగ్లాదేశ్ అవామీ లీగుకు 45 మంది సభ్యుల కేంద్ర కమిటీని కొత్త పార్టీ అధినేత షేఖ్ ముజిబుర్ రెహ్మాన్ ప్రకటించారు ప్రస్తుతం జైళ్ళలో ఉన్న అవామీ లీగ్ అధ్యక్షులు బేరర్లు విడుదల అయిన వెంటనే పార్టీ పద్ధతులవుతారని ఆమె ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

పాక్‌లో మరో ఇద్దరి ఎన్నిక రద్దు

లాహోర్, ఏప్రిల్ 17

గత నెల పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో మరో రెండు పలితాలకు సంబంధించిన తీర్పుమేరకు అక్రమాలు జరిగాయని ఎన్నికల కమిషన్ ఆ పలితాలను తిరస్కరించింది

అయూబ్‌పూర్ నుంచి ఎన్నికైన భుట్టో పార్టీ సభ్యుడు చౌదరీ గులామ్ నబీ, వర్దార్ అహ్మద్ అలీల ఎన్నిక రద్దయింది అహ్మద్ అలీ ఈ వారం ప్రారంభంలోనే అధికార పార్టీకి రాజీనామా చేశారు.

వీటితో మొత్తం నలుగురి ఎన్నికను కమిషన్ విరాకరించింది. నలుగురూ అధికారంలోని పీపుల్స్ పార్టీకి చెందిన వారే మొత్తం 200 స్థానాలు గల నేషనల్ అసెంబ్లీకి మార్చి 7 న జరిగిన ఎన్నికల్లో పీపుల్స్ పార్టీ 155 స్థానాలు గెలుచుకుంది. ప్రధాని భుట్టో ఎన్నికలను కూడా తారుమారు చేశారని ప్రతిపక్షాలు విమర్శించాయి కొత్తగా ఎన్నికలు జరపాలని నెలరోజులుగా దేశమంతటా ఆందోళన సాగిస్తున్నాయి.

నలుగురు కేరళ పోలీసు అధికార్ల సస్పెన్షన్

శ్రీ రాజన్ కేసుపై దర్యాప్తుకు రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

తిరువనంతపురం ఏప్రిల్ 16

శ్రీ రాజన్ కేసుతో ప్రత్యక్ష సంబంధం వున్నట్లు కేరళ హైకోర్టు తెలిపిన మీదట నలుగురు పోలీసు అధికార్లను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

వారిపై దర్యాప్తుకు ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వానికి తన్నుకు సహకారాన్ని అందించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

సస్పెండ్ చేసిన వారిలో కోజికోడ్ జిల్లా ఎస్. పి. శ్రీ లక్ష్మణ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీధరన్ పట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పురుషోత్తమ్ నారాయణ్, కానిస్టేబుల్ శ్రీరామన్ నాయర్ వున్నారని హోంశాఖ మంత్రి శ్రీ కె ఎం మణి నేడిక్కడ పత్రికల వారికి తెలిపారు.

క్రైమ్ బ్రాంచ్ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ అనంతన్ శ్రీ జయరామ్ పడిక్కారిను డి. ఐ, డి శిక్షణ కొరకు బదిలీ చేసినట్లు ఆయన చెప్పారు.

దక్షిణ ప్రాంత డి ఐ జి, శ్రీ రాజగోపాలన్ జోక్యాన్నాడు.

గోపాల్ నారాయణను ఉత్తర ప్రాంతానికి బదిలీచేసి దర్యాప్తు బాధ్యతను అప్పజెప్పినట్లు మంత్రి చెప్పారు. ఇంకా ఈ కేసుకు సంబంధించిన వారిపై తర్వాత తీసుకుంటామన్నారు.

శ్రీ రాజన్ తప్పిపోయిన విషయంపై రాష్ట్రంలో మొత్తం పోలీసు శాఖ అప్రమత్తంగా వుండవలసిందిగా కోరామని అన్నారు.

కోర్టు తీర్పుపై నన్నే ప్రజాభిప్రాయాన్ని ఈరోజు ఐక్య సంఘటన నమ్మకాలు చర్చలు జరిపాయి

ఈ రోజు చర్చలలో పాల్గొన్న వారిలో ముఖ్యమంత్రి శ్రీ కె. కరుణాకరన్, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్. ఇ బర్నార్డ్, సి.పి.ఐ. అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఆంథోని కేరళ కాంగ్రెస్‌కు చెందిన మంత్రి శ్రీ కె యం. మణి, ముస్లిం లీగ్‌కు చెందిన మంత్రి శ్రీ మొహమ్మద్, ఆర్.యస్.పి. కి చెందిన శ్రీ దేవీదాస్, జి. వి. సంగరన్ మాదమ్, పి.యస్.పి. చైర్మన్ సి. యం స్టీఫెన్‌లు పాల్గొన్నారు.

రెండుకళ్లు

తెరువనంతపురం, ఏప్రిల్ 17

కేరళ హోం మంత్రి శ్రీ కె. ఎం. మణి భద్రతా సిబ్బందిలో ఒకరు మొన్న పోగొట్టుకున్న తూటాలతో పింప వున్న పిస్తోలును పోలీసులు నిన్న స్వాధీనం చేసుకున్నారు, ఇంగారం నిల్వలు, ప్రత్యేక గ్రాయింగ్ హక్కులకాక భారత ఎదేశమారక నిల్వలకు 3 వేల కోట్లకు చేరుకున్నాయి. 1977-78లో భారత దిగుమతి అవసరాలు, దుబారా బిల్లులపుఖర్చులను పరిగణనలోకి తీసుకుని భారతదేశానికి చేకూరవలసిన సహాయాన్ని సహాయక దేశాల బృందం పరిశీలించ వచ్చునని తెలుస్తున్నది.

1975-76 సంవత్సరంలో 8 8 శాతం అభివృద్ధి రేటును సాధించిన అనంతరం భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి గత సంవత్సరం స్థాయికి 1977 78 లో సహాయం అవసరమని ప్రపంచ బ్యాంకు భావిస్తున్నది

1976-77 సంవత్సరానికి మొత్తం

[మిగతా 3 వ పేజీలో]

జులై 4న భారత సహాయక దేశాల బృందం సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచ బ్యాంకు నివేదికను పరిశీలించి,

గ్రంథ సమీక్ష

'మాతాహారి'

నవల

రచన : లత

వెల రూ 5/50. ఎనలకు

శ్రీ దుర్గా బుక్ సెంటర్, ఎలూరురోడ్

విజయవాడ 2

ముందు మాటల్లో లత 'స్త్రీ స్వాతంత్ర్యం అన్నవలయితే ప్రమాదమేమో అని పించింది నాకు' అంటారు అంటేకాదు 'తన నాటి స్త్రీ రిక్షా నగరంలో వున్న స్త్రీ సోషలిస్టు భావాలగల నా బోటి వాళ్ళని కూడా చిరాకు పెడుతున్నది. ఈ కథ జరిగింది" అంటారు లత ఇది నిజంగానే హత్తుకదగిన ఆలోచన. కనీసం ఒకరైనా అలా అలోచించగలిగితే చాలు. ఏటికెదురీదటానికి అలవాటైనవాళ్ళే ఆ పని చేయగలరు అయితే ఈ సమస్య 'స్త్రీ స్వాతంత్ర్యం' చదువుకొన్న కొద్ది మందికే సంబంధించింది తప్ప అసంఖ్యాకులకు కాదు పైగా స్త్రీ "స్వాతంత్ర్యం" స్లోగన్ వారిమెదళ్లు, ఆ చైతన్యాన్ని పోకడలు నవలిస్తుంది, నిజమే కొనక్కాని, జీవితాన్ని నాశనం చేసుకుని, ఎదుట వాళ్ళ జీవితాన్ని నాశనం చేసిన వంటనవల, ఇదివరకటికంటే ఎన్నో రెట్లు ఎక్కువగా వస్తున్న సమాజంలో కన పడుతున్నాయి. ఈ రకమైన అభ్యుదయాన్ని పోగేసుకుని విజ్ఞానమనుకుంటున్న అతి కొద్ది విద్యావంతుల రంగంలో అది కొద్ది శాతాన్ని శిక్షించేందుకు ఈ నవల ఉపకరిస్తుంది.

మాతా హారి ఢిల్లీలో ఐకుకున్న బాడిగార్డ్ కూతురు. నుందరం ఏరి కోరి అందానికి ప్రధమ కాలేజీ ఉదువుకి మురిసి మాతా హారిని చేసుకున్నాడు ఈ ఆయువరం బ్రాహ్మణ కుటుంబం మాతా హారికి చాలా వంగా కనిపించి సుందరాన్ని సాధిస్తుంది. "అసమ కాపిస్టు" రెచ్చగొట్టి వారి రూమ్‌లో కెళ్ళి తలుపు వేసుకునేది. చివరకు కొనుకోలో పతి పారిపోయింది. అసమ పేరుకూలాడలో తన పెక్కుపి లిడదోపి ప్రేమనీ, నాయనమ్మ నూరిపోసిన భావజ్ఞ క్షిప్తిగాయ్యి తిరిగాంద ఫిమ్మ్ కలగా వుంగంచేసి, అకస్మాత్తుగా ఢిల్లీ జీవితాన్ని తిరిగి గేస్తూ బొటాబొగి పాగా తెలియ చేరాడు చివరికి మాతాహారి మామకోంపకే చేరుకుంది తెలుసుకుంటాడు ఇంటికి తిరిగి వెళ్ళకుండా దాపెసుకొన్నవాడే మాతాహారి చివరిక్షణంలో కూడా అమలకంగా ప్రవర్తించటంతో, కొడుకుమీద ప్రేమను గూడా తుంపుకొని మాతా హారిని దూరం వస్తాడు మాతాహారి అలా అదుగుతుందని అనకోదు ఇతికన్న బ్యాక్స్ వేదిందాంపికోడుకుండామే దాన్ని స్త్రీ స్వాతంత్ర్యమనీ, స్వేచ్ఛ అని కూడా అనకుకున్నది.

ఇలాంటి మూర్ఖుల కన్నా స్వేచ్ఛ ఎక్కువగా కావలసిందే కూరిమానానికి వాళ్ళ వాళ్ళకి చేయగలదు మా వాడికో సమానంగా కాకపోయినా, వుమెకి కలిగ గాళ్ళకన్న కళాత్మం ముందువంటి రాక్ష వంపాదిన పడలు. కానీ వాళ్ళకి స్వేచ్ఛ తక్కువ తెలి ఇలిని కూర్చున్న మాతాహారిలాంటి స్త్రీలకు వర్తించ కేయగల స్టోర్టగ పొట్టేసే సూక్తి. అదే మనవు చెప్పినది: 'నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి'.

పోలీసువాడి కవిత్వం గురించి 89 వ పేజీ) మాట్లాడినప్పుడూ పోలీసు నరోడు (91వ పేజీ) ఇన్నవుడు మాతా హారిలాటి బారిత తల్లి చిరస్థాయిగా వుంటా రన్న వ్యక్తి బొత్యం కనవడదు అలాగే పేజీ 101 సుందరం పెట్టుకున్న ప్రదేశం గురించిచెపుతూ 1857 సిపాయిలు తిరుగుబాటు చేసేందుకు ఇక్కడ సిద్ధపడటం కూడా. అలాగే డాక్టర్లు. పద్మల పెడిగోపై స్వీపింగ్ క్లీనర్స్‌పై కూడా కొదిత్వం కన్పించదు.

కాగా— ఇక్కడ మనోవేగమే కాని కారణం లేదు [పేజీ 146] అని శ్లేషించి నప్పుడూ అ ప్రేమే అమర ఇతిహాసత... తత ఇతిహాసం [167వ] అన్నప్పుడూ సుందరం మన్నినప్పుడు యుద్ధానంలో వున్న వ్యక్తి అతని తల్లి కనిపించిం దన్నప్పుడూ అది అత మార్కు మెరుపు

అక్కడ తప్పకుండలేదు డార్లింగ్‌పోట కూడా సీరియస్ కాన్ యేసిన పెక్కిక్ నప్పలేదు కొన్నిచోట్ల అతిశయోక్తి నప్పనిపిస్తుంది.

—డా॥ పరుచూరి రాజారామ్

మనంగడలో మలుపులు

రచన : జిడిగుంట రామచంద్రమూర్తి

దొరుకు స్థలము : మహాలక్ష్మి పబ్లికేషన్, ఎలూరు రోడ్డు, విజయవాడ

వెల 5-00 లు

దాలా కష్టాలను దుఃఖాలను అనుభవిస్తున్న మధ్య తరగతి వారికి 'మనుగడలో మలుపు' లాంటి నవలలు వచ్చింది జీవితానికి పేదాంత దృక్పథం గల పైరాగ్యాన్ని కల్గిస్తున్నాయని చెప్పక తప్పదు.

ఈ నవల జీవితములో పోరాటం గాదు, రాజీ పడమని చెప్తూ వుంది. రాజీ పడమని చెప్పే నవలలు సమాజానికి ఎంత వరకు మేలు చేస్తాయో రచయితలు ఆలోచించాలి అని అగ్ని మీద నీళ్ళు చల్లడం లాంటిది

మూర్తి కథానాయకుడు తీవ్రతముల్లో ప్రతి దగ్గర రాజీ పడతాడు. వెంకటాచార్యు అవమానం చేసినపుడు రాద ఇంకా కలిని పెళ్ళి చేసుకున్నపుడు తదనంతరానికి అవకాశం దొరికి కూడా అత్మాభిమానం పేరు రాజీ పడతాడు

మార్కం బీద వాడని వెంకటాచార్యు తన బిడ్డ నివ్వడు. శ్రీపతి కిష్టాడు. శ్రీపతి దుర్మార్గుడు శ్రీపతి రాక జీవితాన్ని. వెంకటాచార్యు జీవితాన్ని నాశనం చేయాలని చూస్తాడు. అప్పుడు సూర్యం కల్పించుకుని అందరి జీవితాలు బాగు చేస్తాడు. ఇది కథ

నవల మనను ఉత్కంఠతో చదివిస్తుంది. శైలి వర్ణనలు బాగున్నాయి పాత్రపోషణ కూడా గొప్పగా వున్నది కథ పరంపరకు ఒక మంచి నవల చదువుతున్నామనే భావన కలుగుకుంటి కాని తిన్నాళ్ళ నివిమా చూచి నట్లుగా వంపుతనలు కనిపిస్తాయి

రామ ఇ కొకరు రెడ్ చేయటానికి ప్రయత్నించటం సూర్యం రక్షించటం. అకస్మాత్తుగా శ్రీపతి మారటం. అంటే అకస్మాత్తుగా సుగుణ దగాపోవటం ఇవన్నీ సినిమా మలుపుల మాదిరి సంభవనలే

సూర్యం చదువుకు రాజాగాం పైనల అన్నుగా ఇస్తానన్నప్పుడు ఎందుకు అంగీకరించడో రాశీపడకున్నానని ఎందుకంటాడో అర్థం కాదు.

యూ మి వి వి వెంకటాచార్యు విడ్డగా ఎందుకు మతత పలని వర్ణించి:—వెంకటాచార్యు విడ్డ కొకుండా అమెను సూర్యం పెళ్ళి చేసుకుంటి సూర్యం వ్యక్తిత్వం ఎంతో గొప్పగా కనిపించేది

సూర్యం పాత్ర పోషణ ఆదర్శ ప్రాయంగా మనకు కనిపించినా అందులో నన్నో పాతన్నాయి వెంకటాచార్యు పట్ల అతమానం పొంది కన్నిన తర్వాత నాన్నను ఎందుకు వంపించినట్లు —

హేతువాదం శాస్త్రీయ దృక్పథం వేర్పన్నిన రచయితకు మూఢనమ్మకాలను పుస్తకాలలో పేరేపించటం మనకు ఆశ్చర్యం కల్గిస్తుంది

"గేటు తీసుకొని లోపలికి వెళుతున్న సూర్యానికి దమయన్ను ఒక్కసారిగా అదిపట్టుకో కుడిచేత్తో కంటిని గట్టిగా హత్తుకున్నాడు" 158

"లేదోయ్ మొటిసారి ప్రోగ్రాం యివ్వటం కదా అని తిడి వారి నక్క జాలు చూచు కొని ఐయుద్దేశం' అన్నాను సూర్యం 97

సూర్యం యువకులకు వతిరేది అయినప్పటి మూఢ నమ్మకాలు చూపించాడు రచయిత తలంటి మూఢ నమ్మకాలు పుస్తకములో ఎన్నో పవర్తించటం బాధ కల్గిస్తుంది

పుస్తకంలో అచ్చు పొరపాట్లు కూడా వున్నాయి.

"అమాయకత్వం" 44 కాదు "అమాయకత్వం'

"సూర్యం రాజాగాంకు చెప్పవల్సిందే" (121 రాజాగాంకు కాదు మోహన్‌కు

'నేను ఓ రకము తినుకో . రాలా మందిలా పాడ్యాల కవిత రాయవల్సి వస్తుందని భయం' అని రచయిత తన నవలలో పాడ్యాల గురించి వ్యాఖ్యానించిన రచయితగారు తన నవలలో పాడ్యాల కవిత వినపడం విచారకరం.

సి. హెచ్. మధు

స్వీకారం

1. గురజాడ సంస్మరణ

పంచిక

దక్షిణ ఢిల్లీ అంధ్ర సంఘం ప్రచురణ

మూల్యం : రు 25/-

2. సాగర తరంగాలు

మోతర్లి జగ్గయ్యపేట

వరలు : రు 8 50

3. నీలవేణి

ఆరు కి విమర్శకులమూర్తి

కథలు : రు 7 50

పై మూడు పుస్తకాలు

పోలీయ పబ్లిషర్స్,

విజయవాడ 2 : : గుంటూరు.2

అనల కిరీటం

సోమసుందర్

కవితలు : రు 5.00

కళా కేంద్ర ప్రచురణలు

విశాఖపట్నం—533 450 ప్రచురణ

ప్రతులకు :

1. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,

విజయవాడ 4

2 ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

పికింగ్‌టాపు ఆంధ్ర

రెండు కళ్లు

లక్ష్మీరమణ

జీవితకథ రు : రు. 5 00

ప్రతులకు : ఆంధ్రప్రదేశ్

బుక్ డిస్ట్రిబ్యూటర్స్,

రాష్ట్రపతి రోడ్డు,

పికింగ్‌టాపు ఆం. (ప్ర.)

సాహిత్యావలోకనం

సోదుం రామ్మోహన్

సాహిత్య వ్యాసాలు

రు. 6-00

2. లెక్చర్స్ ఆన్ లింగ్విస్టిక్స్

ఎస్. ఎమ్ బెరెంకిన.

వ్యాసాలు,

రు 6 00 లు

పై రెండు పుస్తకాలు :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,

ఉస్మాన్ మిడ్డింగ్స్,

విజయవాడ — 520002

మొరార్జీ బృందంలో భిన్నధృవాలు

[ఎ. పి. పి.]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

మొరార్జీ దేశాయ్ బృందానికి ఒక పట్టాన కోలుకోవాని పెద్ద చిక్కు ఏదంటే విభిన్న ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఒక సమిష్టి విధానం రూపొందించడమనే చెప్పాలి

ఒక రాజకీయ భూకంపంలో దిగ్భ్రమిల్లిన న్యూఢిల్లీ సద్దుమణగాలంటే కొంత వ్యవధి అవసరమే ఇలాంటప్పుడు కీలక సమస్యలపై విభిన్న ధోరణులు వ్యక్తమైతే వారిని నిందించకుండలేదు ఈ భిన్నత్వం లోంచి ఏకీకృత విధానం రూపొందించడం కొత్త ప్రభుత్వానికి పెద్ద సవాలు

మొరార్జీదేశాయ్ విషయంలో ఈ సమస్య మరింత జటిలమయింది అయన మం తివర్గంలో ప్రధానమైన పోర్టుపోలియో లున్నవారి పట్ల పూర్వాంగాలయితే ఇది అర్థమవుతుంది గత రెండు దశాబ్దాల ఆర్థికాభివృద్ధిలో వచ్చిన విభిన్న ఆర్థిక ఆలోచనా ధోరణులకు వారు ప్రతినిధులు.

ముగ్గురు మంత్రులు మూడు అభిప్రాయాలు

ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగానికి పైచేయి వుండాలని శ్రీ మోహన్‌ధారియా ఒకవర్గం చెప్తున్నారు. మరోవర్గం ఏమయ పద్ధతుల పరిశ్రమల్లో ప్రభుత్వ రంగాన్ని ఇకపొడిగించనియరాదని శ్రీలిఖిత్ రాజ్ పర్మ స్పష్టంచేశారు (తర్వాత ఈ వ్యాఖ్య ఉపసంహరించుకున్నారు). మారీ ఎత్తున ఆధునిక పరిశ్రమలకు బదులు చిన్నతరహా కుటీర పరిశ్రమలు నెలకొల్పాలన్న దరజ్‌సింగ్ వాదన ఉండనే ఉంది

గతంలో కాంగ్రెస్ అమలపరించిన ఎగుమతి ప్రాధాన్యత గల పారిశ్రామిక విధానాన్ని అందిస్తూ జనతాపార్టీ ఎన్నికల ప్రణాళికను పై విన్నాలి. పాయాలకు జత చేస్తే ఈ వృత్తం పూర్తవుతుంది

ధరలు, ప్రొక్యూర్‌మెంట్‌పై బాదల్ విభేదాలు

పైన చెప్పినవన్నీ ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామిక రంగం గురించి మాత్రమే. రాబోయేవి ముఖ్యంగా గోధుమ సేకరణ ధరపై మంత్రివర్గ సహచరులతో వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ బాహాటంగా విభేదిస్తున్నారు ధరల రంగమే ఆర్థిక వ్యవస్థ రూపాన్ని నిర్ణయిస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించి ధరల వ్యవస్థానికి స్థిరమైన పునాది లేకపోతే రంగాలు వినాశకరంగా పెరుగవచ్చు

మం తివర్గంలో వస్తుతఏకాదానికి మూలకందం ఈ ప్రొక్యూర్‌మెంటు ధరే

కార్మికరంగం : సుఖాంతం కాదిది ఆరంభం

మరో కీలకమైన కార్మిక రంగంపట్ల దృక్పథం భిన్నంగా ఉంది. వివాదాలు పరిష్కారానికి ఒక సమిష్టి విధానం రూపొందించడమనే చెప్పాలి

గతంలో కాంగ్రెస్ అమలపరించిన ఎగుమతి ప్రాధాన్యత గల పారిశ్రామిక విధానాన్ని అందిస్తూ జనతాపార్టీ ఎన్నికల ప్రణాళికను పై విన్నాలి. పాయాలకు జత చేస్తే ఈ వృత్తం పూర్తవుతుంది

కరువుభత్యం కరువు

విశాఖలో కార్మికమంత్రి కిషన్నీ పెద్ద సవాళ్ళు బోనస్, కరువు భత్యాలు అయనకు మింగుడు పడని కరక్కాయలే కరువుభత్యంపై ఆర్థిక మంత్రితో ఇద్దరు పోషిస్తు మంత్రులకూ మధ్య విభేదాలు పరిష్కారం కావాల్సి ఉంది కరువు భత్యంమీద ఆర్థిక మంత్రి వక్రదృష్టి కేంద్రోద్యోగులలో సర్వత్రా నిరాశా నిరసనా ధోరణులకు వారు ప్రతినిధులు.

అధికార పంపిణీ

ఇవన్నీ ఒక ఎత్తు కేంద్రంలో అధికార పంపిణీ మరో ఎత్తు పైగా దీనికి ప్రధాన్యాన్ని కాంగ్రెసితో వివాదం తోడయింది. మం తివర్గమంతా యింకా ఎర్పడలేదన్న విషయాన్నిబట్టే ఇదంత సులభసాధ్యమైన వ్యవహారం కాదని కన బడుతూనే వుంది.

నేటి మం తుల జాబితా ప్రకటించడానికి ప్రధాని మొర్జా లోంచరపడడం లేదు ఎందుకంటే దాని వల్ల ఉన్న చిక్కులు ఏవగుతాయి. ఎంత చెప్పినా ఏమిచేసినా ఆర్థిక పరిస్థితిని ఎలాచేర దలచాలన్న విషయం మీద కొత్త మంత్రి వర్గం తీరు తెలుస్తుంది

సిమెంట్ బొకు మార్కెటీర్లను శిక్షించరా ?

మహాశయా :

సిమెంటి బ్లాక్ మార్కెటీర్లు రాష్ట్రమంతటా సిమెంటు ధరలు కృత్రిమంగా పెంచారు సిమెంటు అసలు ధర కట్టడు 1984 పుంగా కొన్ని చోట్ల దు 22 నుంచి దు 35 దాకా బాహాటంగా అమ్ముతున్నారు సామాన్యులు అధిక ధరలకు కొనలేక నిర్మాణ కార్యక్రమాలు తలపెట్టకపోవడంతో నిర్మాణ కార్యక్రమాల్లో పాలొనే కార్మికులు పనులు దొరకక అవస్థలు పడుతున్నారు మా కార్మికులకు ఎవి కల్పించి పన్నుందు నీతి తొలగించాలంటే సిమెంటు బ్లాకుమార్కెట్లు ద్వారాను శిక్షించి న్యాయమైన ధరకు పడుకు దొరికేలా చూడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఇట్లు

మర్రిపాటి వీరయ్య తణుకు

[తణుకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి]

మచిలీపట్నంలో జిల్లా గ్రంథాలయం దుర్గతి

మహాశయా:

మచిలీపట్నంలోని "జిల్లా గ్రంథాలయ సంస్థ" ఒక చీకటికొట్టులో పెట్టబడినది ఎవరయినా గ్రంథాలయంలో గంటకూర్చుంటే వారి వంటలో ఒక బెంచ్ రక్తాన్ని అక్కడి దోమలు తాగేస్తున్నాయి విద్యార్థులు వెలుగు కొసరం ఆ చీకటిగదికి వెళ్ళరాం ఎవరిలో పీడ కోసరం తమముకోవటమే అవుతుంది సరిగా రాని జీతాలతో, ఆ చీకటి కొట్టులో నెట్టబడ్డ ఉద్యోగస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు.

ఇట్లు,

ప్రవాకర్, బందరు.

'జ్వాలా కళలు' నాటకంలో దర్శకుడు, నటుడు రవగా సత్యంతో ఎన్ డి లక్ష్మి, కృష్ణారావు, వాణ్యనంతులున్న సన్నివేశం.

త్రివేణి సంగమంగా 'కళావాహిని'

ప్రతి సంగోదావరిల్లా నర్సాపురంలో ఏప్రిల్ 2 వ తేదీన, జిలా కలెక్టర్ శ్రీ జె రాంబాబు రంగస్థల ప్రారంభకులుగా, సినీ నటుడు కృష్ణంరాజు కళాజ్యోతి కిరింగాన శ్రీ ఒపి రేయంత ముఖ్య అతిథిగా, పట్ అడ్డి మహ్మద్ మొహిద్దీన్ సభాధ్యక్షత వహించగా, సాయంకాలం 6 గంటలకు 'కళావాహిని' సాంస్కృతిక సప్త అల్యంత వైభవోపేతంగా ప్రారంభోత్సవం జరుపుకొంది గ్రామీణ ప్రముఖులు, యువకులు, శ్రీ పోలిపెట్టి వాసుదేవరావు, ఆద్యకేటే అధ్యక్షులుగా, ఉత్సాహశీల కళావాహినికి పూనిరి అయిన శ్రీ కె. సీతారామదాసు ప్రధాన కార్యదర్శిగా వున్న యీ 'కళావాహిని' దేశంలో వి కళా సంస్థలను ప్రోత్సహించడం నెలనెలా ఒక అద్భుతమయ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం అతి కొకగా. అందరికీ అభ్యుదయ కళా ప్రదర్శనలు అందుబాటులోకి తేవడం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందు కొచ్చినట్లు కార్యదర్శి విదేశాలలో పెల్లడించడం ముదావహం.

ప్రముఖ కళాకారులను పనా పించే కార్యక్రమంలో ప్రత్యేకంగా పూర్వ ప్రతాన్యమున్నవి ప్రముఖులు, ప్రఖ్యాత "మా భూమి" నాటక దర్శక నటులు శ్రీ పోలిపెట్టి రంగనాయకులను పునంగా సన్మానించడం, "కళావాహిని" అభ్యుదయానికి విదర్శనం అలాగే వర్తమాన సినిమాలో నటుడు శ్రీ కె.సి పాలధిని సన్మానించి సినిమాలూడా అత్యంత శక్తివంతమైన కళా సాధనంగా గుర్తించాడు.

ఢిల్లీందని రీతిలో ఉత్సాహానికి కోణారైన కళాభిమానులతో వై.ఎన్. కాలేజి అడిటోరియం కిక్కిరిసి పోయింది. నర్సాపురం సబ్ కలెక్టర్ శ్రీ పి రమాకాంతరెడ్డి 'కళావాహిని' స్థాపనకు అపూర్వ సహకారాన్నివ్వడం ఉద్యోగి బృందాలలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. మేధావి వర్గాలలో "కళా వాహిని" ఎడల సహృద్భావం వ్యక్తమయింది. కళావంతుల నిర్వహణలో కార్యకర్తల ఉత్సాహం తగాభినందన ప్రోత్సాహం, నిర్వహకులసామర్థ్యం లాంటి మూడు అత్యుత్తమాలతోపాటు, మూడు ఉత్తమ అక్షరాలు కలిగిన యీసంస్థ తిపేజీనంగమం. నర్సాపురంలో ఎన్నో కళాసంస్థలు పుట్టి పెరిగి అరిపోయాయి. కారణం ఉత్సాహం కొరవడకోడు ధనబలంవాడు కళాభిమానులో ఉత్సాహం లేకపోడు వీరాసాధనల సహనం సామర్థ్యం పన్నగిల్లడమూ వ్యక్తిగత స్వార్థం బలపడటమూనని గత చరిత్రనను భవం చేసిన 'కళావాహిని' పరిణామనలకి తీసుకోవ సి ఉంటుంది.

అత్యుత్సాహం సామర్థ్యం పెరిగే కొద్దీ అనుభవంగాలుడేలుకుంటు 'కళావాహిని' కార్యనిర్వహణవర్గం అనేక రాజకీయ అభిప్రాయాలు కలిగిన వారైనా అభ్యుదయ వాదులూ కళ ప్రజలందుకే చేరాలనే సర్వంతర్వం కలిగినవారూ కావడం ఈ 'కళావాహిని' విశిష్ట అక్షణం.

పడహోత్సాహంతో రాత్రి 11 గంటల వరకూ సాగిన 'కళావాహిని' చివరిఅంకంగా యం జి రామారావుచే రచించబడి ధవళ సత్యంచే దర్శకత్వం నెరపబడిన 'జ్వాలా కలు' నాటకం రమ్యంగా ప్రదర్శింపబడింది

ఆంధ్రదేశంలోని అనేక ప్రముఖ కళా త్రికర్షక సంస్థల సరసన 'కళావాహిని' చోటొందని, అందుకు మించిన అభినందనలు అందుకొనగలదని ఆశిద్దాం.

—ఎం. జి. రామారావు

మార్టూరులో యీనెల 28 నుండి 30 వరకు నాటకోత్సవాల కార్యక్రమం

చీరాలబాపట్ల పరిసరాలలో మార్టూరులో ప్రగతి నికేతన్ నాటకోత్సవాలు యీనెల 28 నుండి 30 వరకు జరగనున్నాయి. ప్రాథమిక పరీక్షలనలో ఎంపికైన 13 నాటికలు ప్రదర్శింపబడతాయి.

28వ తేదీ రాత్రి 7 గంటలకు శ్రీ మద్దిన సత్యనారాయణ అధ్యక్షతన ఉత్సవ ప్రారంభోత్సవం జరుగుతుంది. శ్రీ కోకా వెంకటేశ్వరావు ప్రారంభోత్సవం చేస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు ప్రశస్తులు ప్రసంగిస్తారు.

28వ తేదీన "దేవుడమ్మడి ప్రకటనలు" (విజయవాడ), "శివంగిమీసం" (ఎలూరు) 'మీరైతే ఏం చేస్తారు' (ఏలూరు) 'కొడుకు పుట్టాలి' విజయవాడ, 29న 'వంశవృక్షం' (గిద్దలూరు), 'కుక్క' (హైదరాబాద్), "నేను రాముణ్ని కాను" (విజయవాడ) "మాకు కొంతి కావాలి" (హైదరాబాద్), 'కసి' (ఎన్. వి. పాలెం), 30వ తేదీన 'పథ్యంలో మానవుడు' (విశాఖపట్నం), 'ఏంతెంరమారం' (విశాఖపట్నం), "యుగ వంది"(విజయవాడ) "ఓమానీ ఏదీనీగమ్యం" (పార్వతీపురం) నాటికలు ప్రదర్శింపబడతాయి.

రెండవ రోజు 29న కందిమళ్ళ నారాయణమూర్తి అధ్యక్షతన ప్రముఖ నాటక రచయిత డా॥ కొడాపాటి గంగాధరరావుకు, చివరిరోజు 30న శ్రీ కుట్టినాటి హనుమంతరావు అధ్యక్షతన ప్రఖ్యాత సినీతార శ్రీమతి సావిత్రికి సన్మానాలు జరుగుతాయి.

30వ తేదీ నాటికల ప్రదర్శనానంతరం శ్రీ బొప్పాలి సత్యనారాయణ అధ్యక్షతన జరిగే సభలో శ్రీమతి సావిత్రి విజేతలకు బహుమతి ప్రదానం చేస్తారు.

ప్రగతి కళా నికేతన్ కార్యదర్శి శ్రీ గద్దె సత్యనారాయణ యీ కార్యక్రమానికి సారథ్యం వహిస్తారు.

'సీతారామరాజు' నాటక ప్రదర్శన

తణుకు గోదావరి జిల్లా నరసాపురం తాలూకా కొత్తపల్లి జిల్లాపరిషత్ హైస్కూలు ఆవరణలో కొత్తపల్లి కళాభారతి వారు యీ నెల 9 న "అల్లూరి సీతారామరాజు" నాటకం ప్రదర్శింపగా వచ్చిన మొత్తం రు. 1000 కొత్తపల్లి రూరల్ డిస్పెన్సరీ మందుల కోసం విరాళంగా యిచ్చారు.

ఈ మొత్తాన్ని శ్రీ రావు జగ్గారావుకు కళా భారతి అధ్యక్షులు డా॥ డి. హరనాథరాజు అందజేశారు.

ప్రదర్శన ప్రధాన నిర్వాహకులుగా శ్రీ మరిపెద్ది అప్పారావు, శ్రీ మరం అర్జున్న, శ్రీ గింజాం పాపారావు కృషి చేశారు.

శ్రీ కొప్పల నరసింహారావు దర్శకత్వంలో సీతారామరాజుగా నరసింహారావు కొప్పల, యింకా పాపారావు, సత్యనారాయణ సూర్యనారాయణ అప్పారావు అప్పారావు, మాధవరావు మారయ్య, అర్జున్న, నాగరాజు, రాము, కె. నాగమణి తదితరులు నటించారు.

ఎగ్జిబిషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

—ఒక పరిశీలన

లలిత కళలు మన సంస్కృతికి ప్రతిబింబము సమాజానికి చైతన్యం కలుగజేసేవి అని వాటిని వృద్ధి చేయాలని ప్రతి వారూ అంటూ వుంటారు లలిత కళలలో పేర్కొన్న వారినే ప్రోత్సహిస్తూ, ఔత్సాహిక కళాకారులను గురించి ఆలోచించడం వీరికి ఏ సమాజము కాని ఏ సభలు కాని తగిన విధముగా ప్రోత్సహించుట లేదు వీరికి గుర్తింపు లేదు. ఈ పరిస్థితి వలన ఎంతో ప్రతిభ, సృజనాత్మక శక్తివున్న ఔత్సాహికులు అధికారక కళారంగమునుండి నిష్క్రమిస్తున్నారు. కొందరుండి వున్నా కేవలం ఈ కళలను, సరదాగా తీసుకుంటున్నారు తప్ప, కళలను వృత్తిగా స్వీకరించుట లేదు అలిత కళా ఔత్సాహికులకు ప్రోత్సహించ వలసిన బాధ్యత ప్రతి వ్యక్తిమీద వున్నదని నా అభిప్రాయం. అది పెద్ద సమస్య కూడా కాదు ప్రతివారి యింటిలో ఏదో శుభకార్యం జరుగుతూ వుంటుంది ఆ సమయంలో ఔత్సాహిక కళా కార్యక్రమం ఏర్పరచితే అది వారికి ఆర్థికంగా ఎంతో వంతోషంగా వుంటుంది అలాగే వివిధ కళలలో పోటీలు నిర్వహించి వీటిని ప్రోత్సహించవచ్చు.

ఈ సొసైటీ వారు ఇలా అన్ని కళా రంగాలలో పోటీలు ఇంత పెద ఎత్తున జరగుతుని అని బాగా ముందుగా ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రకటించడం అవసరం దీనివలన ఆంధ్రప్రదేశమంతటావున్న ఔత్సాహిక కళాకారులు వచ్చి పాల్గొనుటకు అవకాశం కలుగుతుంది. ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్నవని ముందుగా తెలియక పోవటంవల్ల పోటీలలో పాల్గొన్నవారు విజయవాడకే పరిమితం కావడం ఈ ఏడు జరిగిన లోపం ఈ కార్యక్రమాలని నిర్వహించుటలో శ్రీ కాటూడ్డ నరసయ్యగారి కృషి ప్రశంసార్హమైనది

— వాసిరెడ్డి

సీతారామరాజు ఏకపాత్రాభినయ పోటీలు

అల్లూరి సీతారామరాజు స్మారక కోత్సవాలను మే 7వ తేదీన జరపాలని శ్రీ వడాల వీరభద్రరావు అధ్యక్షతన సమావేశమైన రాజమండ్రి కల్చరల్ యూనిట్ సమావేశంలో నిర్ణయించారు.

శ్రీ శంకరంగాడి సుందరాచారి మరణానికి మొదట సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

సీతారామరాజు వర్ధంతి సందర్భంగా మే 7వ తేదీన సీతారామరాజు ఏకపాత్రాభినయం పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తీర్మానించారు.

వివరాలకు శ్రీ వడాల వీరభద్రరావు, ఆంధ్ర శ్రీ ప్రింటర్స్ రాజమండ్రి.1కి రాయాలి.

వినుకొండ తాలూకా ప్రజాస్వామ్య కాంగ్రెస్ మహాసభకు నిర్ణయం

వినుకొండ, ఏప్రిల్ 17

వినుకొండ వాగడ్డున లాడ్జిలో ఈనెల 9వ తేదీన శ్రీ దాసరి ఏమరత్నం అధ్యక్షతన తాలూకాలోని కొందరు ముఖ్యుల సమావేశం జరిగి, వచ్చే నెలలో తాలూకా ప్రజాస్వామ్య కాంగ్రెస్ పార్టీ మహాసభ జరుపుటకు నిర్ణయం తీసుకోలేదింది.

మహాసభ నిర్వహణకు తాత్కాలికంగా ఒక కన్వీనింగ్ కమిటీని శ్రీ కట్టా బ్రహ్మనాయుడు అధ్యక్షతన ఎన్నుకు చేశారు.

పోలీసుల దృష్టిలో నేరస్తులెవరో !

మహాశయా :

పోలీసుల వినిమా హాళ్ళలో సినిరెట్లు నిషేధం కాలిస్తున్నారనే పేరుతో సెలవేడ, బెంచీలలో వుండే అమాయక రైతులను పోలీసులు అనేక యిబ్బందులు పెడుతున్నారు అదే కుర్చీల్లో వుండి సినిరెట్లుకాల్చే ఉద్యోగస్థులు, డబ్బున్నవాళ్ళు. పెద్దమనుషులు తోలికి మాత్రంపోరు.

అలాగే గ్రామంలోవున్న బ్రాకెటు కంపెనీలమీద బుక్కర్లుమీద వాళ్ళ దృష్టిపుండదు. పోలీసు దృష్టిలో నేరాలు చేసేవాళ్లు అమాయకులే కావటం విచారకరం తగిన చర్యతీసుకు వాళ్లని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు

కోనేటి భద్రాచలం

పోలవరం

ఫిలింఫాన్స్ సభల పేరుతో నిర్బంధంగా విరాళాలు

మహాశయా :

గుడివాడలో ఫిలింఫాన్స్ అసోసియేషన్ వార్షికోత్సవాల సందర్భంలో స్థానిక వర్తకులు ముఖ్యులు వారసేలుకుండ నిర్బంధంగా విరాళాలు స్థానికాధికారులు వసూలు చేసినట్లు దాలామంది విద్యార్థులు చేయలేమేగాక అందోళన వ్యక్తపరిచారు.

వేట పరిస్థితులలోకూడా ఇటువంటి నిర్బంధ వసూళ్ళకు అధికారులు పూనుకొనుట విచారకరం ఈ కార్యక్రమములో ముఖ్యులే అధికారులు. సెల్యూట్‌కు అధికారులు ప్రముఖులు తీసుకొంటేనట్లు తెలియు వచ్చింది. ప్రజలకు సంబంధంలేని యిటువంటి విడుదలయోగ కార్యక్రమాలలో అధికారులు కలగచేసుకొనుటలేర్పాటుకు.

ప్రభుత్వములుగాని వెంటనే కలగచేసు కొని యిటువంటి సమస్యలు నివారించవలసి నదిగాను దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవలసినదిగను కోరుచున్నాను

ఇట్లు

కటారి సత్యనారాయణరావు

ఆనన వద్దుడు

గుడివాడ

చెరింగ్‌వల్ల కాలం వృధా!

మహాశయా:

ప్రస్తుతం ఉదయం 11 30 నుండి 2 గంటల వరకు 10 వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నారు విద్యార్థులు ప్రశ్నలకు జవాబులు వ్రాస్తున్న సమయంలో చెరింగ్ అధికారులు విద్యార్థుల వందరిని విలబెట్టి అందరిని పరీక్షించేంత వరకు అలానే విలబడి వరసి వస్తోంది ఇలా విలబెట్టడంవల్ల విద్యార్థులు దాదాపు 8 నిముషాలు సమయాన్ని కోల్పోతున్నారు దీనివల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు తమవమ్యను ప్రభుత్వం గుర్తించవలసి నదిగా కోరుచున్నాము.

ఇట్లు,

సి శివాజీ 10 వ తరగతి,

బి. ఈశ్వరయ్య 10 వ తరగతి,

సంధ్యాల.

చావుకబురు చల్లగా ....

మహాశయా :

భద్రాచలం డివిజన్‌లో గోదావరికి ఎ

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

[50] ఫారం S·T U

స్కీము నెం 174/77

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు

1964 యొక్క 315 వ రూలు)

పరస్పరవంతమైన, యుక్తమైన, లాభసాటియైన సమన్వయమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనానికు అనుకూలమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయుచున్న ఏరియా/రూటుకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయపడుచున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారుచేసినది ప్రజలకు తెలియచేసేందుకు వీలుగా 1539 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68 ఎ. లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం

షెడ్యూలు I

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు.
   (ఎ) కదిరి - పెద్దన్నవారిపల్లి
   (బి) కదిరి - పులివెందుల
   (సి) పులివెందుల - పెనుకొండ
2. ఏరియా బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూట్ పొడవుతో రూట్ల యొక్క పేర్లు)
   (ఎ) కదిరి పెద్దన్నవారిపల్లి (వయా తలుపుల (39 కి మీ)
   (బి) కదిరి - పులివెందుల (వయా తలుపుల (65 కి.మీ.)
   (సి) పులివెందుల - పెనుకొండ (వయా కదిరి ముదిగుబ్బ బుక్కపట్నం, కొత్తచెరువు చిల్లమర్రి, గుంటూరు (151 కి. మీ.)
3. పట్టణ సర్వీసా లేక మొఫసిల్ సర్వీసా లేక రెండూనా. — మొఫసిల్ సర్వీస్సు మాత్రమే కారేజి.
4. పూర్తిగా లేదా పాక్షికంగా గానీ లేదా ఇతర విధాలా ఇతర వ్యక్తులు గానీ మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపవలసిన గరిష్ట మరియు కనిష్ట వాహనముల సంఖ్య.
   (ఎ) గరిష్ట సంఖ్య
   (బి) కనిష్ట సంఖ్య
   (సి) పైవి
   (డి) కేసా టి
   — దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవరి లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి సర్వీసులు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజికారేజి సర్వీసులు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన సంఖ్యలు నడుపుటకు ఉద్దేశింపబడినది.
   6
   3
   పెలూన్
   39 60 సీటింగ్ కెపాసిటీ
5. పూర్తిగా లేదా పాక్షికంగా గానీ లేదా ఇతర విధాలా ఇతర వ్యక్తులు గానీ మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడుపవలసిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య.
   — దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవరి లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి సర్వీసులు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి సర్వీసులు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది.

	(ఎ) రూటు	(బి) రూటు	(సి) రూటు
గరిష్ట సంఖ్య :	4	2	4
కనిష్ట సంఖ్య :	2	1	2

6. ప్రత్యేక సందర్భాలలో పనిమీద పూర్తిగా కానీ లేదా పాక్షికంగా సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచవలసిందిగా సంకల్పించబడిన వాహనాల సంఖ్య. — ప్రస్తుతం ఉన్న మరియు ఉద్దేశింపబడిన ఎ.పి.ఎస్ ఆర్ టి సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను సమకూరుస్తాయి.
7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు మరమ్మతులకు చేయదలచిన ఏర్పాట్లు. — ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్‌స్టేషన్లు మరియు దారిపక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది దీనికి అదనంగా వేసవికాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి సంకల్పించబడినది.
8. ప్రయాణీకుల సౌకర్యాలకి సౌకర్యానికి చేయదలచిన ఏర్పాట్లు. — బస్ స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలవద్ద పైము టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి.
9. రూటులో సర్వీసులకు సంబంధించిన పైంటేబుల్స్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్థానములు మరియు హోటళ్లకు చేయదలచిన ఏర్పాట్లు. — ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తాపత్రికల పార్శిళ్ళు వ్యక్తులు వెంటనావి పార్శిళ్ళు మరియు పోస్టులు మెయిల్ సంచులు అనుమతించబడతాయి.
10. ప్రయాణీకులు అదనంగా సామాగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడిందా?
11. రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ యితర సమాచారమైనా.

(సం) ఆర్. ప్రభాకరరావు,
జోడా జనరల్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ)

ముషీరాబాద్
హైదరాబాదు 20
తి 28 3 77

నోట్ స్కీము ఈ దిగువ వాటికి వర్తించదు.

1 ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న అలాగే భవిష్యత్తులో కుదిరే అంతర రాష్ట్ర ఒప్పందాలతో (యం వి యాక్ట్ 1939 లోని సెక్షన్ 63 (3) కి కి అనుగుణంగా చేసుకొనే ఒప్పందాలకు లోబడుతుంది రూట్లకు సంబంధించి ఇతర రాష్ట్రాల అవరోధాలు.

2 ఆంధ్రప్రదేశ్ స్టేజీకు సంబంధించి చాక అంతర్ రాష్ట్ర రూట్లు నడ్పిస్తున్నవారు

3 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపాదించిన రూట్లకు కిలో మీటర్ దూరమునకు మించకలదంటి రూటు లేదా రూట్లకు సంబంధించి ప్రస్తుత స్టేజి క్యారేజి నడిపిస్తున్నవాడు

శ్రీ రాజేశ్వరరావు కోర్టుకు హాజరు

కలకత్తా ఏప్రిల్ 17

ఇక్కడి మెట్రో పాలిటన్ మేజిస్ట్రేటు గత నెల 26 న జారీ చేసిన వారంటుపై భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు మొన్న కోర్టుకు హాజరయ్యారు

రు 2000 బెయిల్‌పై శ్రీ రాజేశ్వరరావు విడుదలకు మేజిస్ట్రేట్ ఉత్తర్వులిచ్చి ఏప్రిల్ 28 న కోర్టుకు హాజరు కావాలన్నారు

శ్రీ రావు వెంట కాలాంతర్ పత్రిక సంపాదకులు శ్రీ జ్యోతిదాసు గుప్తా కోర్టుకు హాజరయ్యారు

శ్రీ పి ఎం బిస్వాస్ కాలాంతర్ ఎడిటర్‌పై నేరం శ్రీ రాజేశ్వరరావుపై నేరారోపణ నష్టం దావా వేశారు

నెహ్రూనికేతన్ వార్షికోత్సవం

తెనాలి ఏప్రిల్ 17

స్థానిక 'నెహ్రూనికేతన్' కాన్వెంట్ నాల్గవ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది

సభకు తెలుగు అర్ డి ఓ శ్రీ వి. డి. రామమూర్తి అధ్యక్షత వహించారు

బాలబాలికల క్రమశిక్షణకు బాధ్యతా యుత ప్రవర్తనకు పెంపొందించుటకు పరిస్థితులు అధ్యాపక బృందం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు

ఈ కాన్వెంట్‌లో 220 మంది బాలికలు పున్నారని క్రిందటి సంవత్సరం 6 వ తరగతి ప్రవేశ పరీక్షలో 100 శాతం పరిజ్ఞానం పొందడం జరిగిందని ఇక్కడి శిక్షణ పొందిన విద్యార్థిని కుమారి పి హెచ్ రోహిణి "సెంటర్ ఫస్టు" అవార్డు పొందిందని ప్రిన్సిపాల్ శ్రీమతి బి వి లక్ష్మీప్రకాశ్ తన నివేదికలో తెలియ చేశారు

విజయవాడ ఎలక్ట్రికల్, డి జనరల్ ఇంజనీరు శ్రీ కె వి సుబ్బారావుగారు, డాక్టరు కె.వి వెంకటేశ్వరరావు, స్థానిక బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కె విమల, శ్రీ డి వి. ప్రకాశరావు తదితరులు ప్రసంగించారు.

డాక్టర్ ఎస్ రాజేశ్వరి వివిధ పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులనంద చేశారు

బాలబాలికలు నృత్య నాటికల ప్రదర్శనలు ఇచ్చారు.

తొలుత శ్రీ పి. ఎల్. నరసింహం స్వాగతం చెప్పారు.

బొలివి ఢీకొన్న జీప్

మోటుగూడెం ఏప్రిల్ 17

పొట్లూరునుండి మోటుగూడెం వస్తున్న జీపు ఎ. పి. వి 2294 యీ నెల 14 వ తేదీ ఉదయం బస్టాండు నుంచి వస్తున్న 13 సంవత్సరాల బాలుని పైగా పోయింది

13 సంవత్సరాల వయస్సు గల ఆ బాలుడు శ్రీ బాదుల రామనాయుడుగారి కుమార్తు ఆస్పత్రికో ప్రమాదకర పరిస్థితిలో వున్నాడు జీపు నడిపినది శ్రీ అర్. వెంకటరత్నం (ఎ ఇ .

ఇండిపెండెంట్ల సమావేశం

ఏప్రిల్ 30న న్యూఢిల్లీలో

న్యూఢిల్లీ, ఏ ప్రిల్ 16

కేంద్రంలో కాంగ్రెస్ నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన, ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేని శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, యితరులు ఈనెల 30న న్యూఢిల్లీలో సమావేశం కావాలని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శాసన సభ్యుడు శ్రీ పి జనార్దనరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఏ ప్రిల్ 30న జరగ సమావేశం తర్వాత సమావేశానికి హాజరైన ప్రతినిధులందరితో రెండు పార్టీల వ్యవస్థ ఏర్పాటుకు దోహదం చేసేందుకు మే 1 న జరుగనున్న జనతా పార్టీ జాతీయ సదస్సుకు హాజరౌతారని శ్రీజనార్దనరెడ్డి చెప్పారు.

సోషలిస్టు ప్రగతిశీల శక్తుల సమైక్యత

"సోషలిస్టు ఐక్యతకై కాంగ్రెసేతరుల" పిలుపు

న్యూఢిల్లీ ఏ ప్రిల్ 17

"పార్టీ అనుబంధాలతో ప్రమేయం లేకుండా సోషలిస్టు ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తులన్నీ సమైక్యం కావాలి అందరూ కలిసి కృషి చేయగల సమస్యలు వందలాదిగా వున్నాయి" అని కాంగ్రెస్‌లో ఏర్పడిన కొత్త గ్రూపు "సోషలిస్టు ఐక్యతకై కాంగ్రెసు వాదులు" పి పిలుపు

"అతివాదమూ కాదు, మితవాదమూ కాదు అంతా ముందుకే" నన్న వివాదం దగ్గ ఆ పేర్కొంటూ కాంగ్రెసును నాశనం చేసినవారు దాన్ని గుడ్డిదాలారవి అప్రకటన స్పష్టంచేసింది

"గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూ సుభాస్ చంద్రబోసుల సిద్ధాంతాలను పునరుద్ధరించడం తమ లక్ష్యమని వారు ప్రకటించారు

మొదటి వెనుకంజ

కాంగ్రెసు సోషలిసు పోరాటం బలవంతంగా అడ్డుచేయడం కాంగ్రెసు సిద్ధాంతాల నుండి వెనుకంజ వేస్తున్నదన దానికి అనాడు కనిపించిన సూచన అని పేర్కొన్నారు.

ఇలోపలి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాన్ని ఎన్నికల పరిణామాలపై వారి విశ్లేషణనూ దృష్టిలో పెట్టుకొని "ఇందులో ఉన్నత ఆశయాల మౌఢ్యం" దాని లోతు తనం కనిపించింది పై పై విశ్లేషణలు, వ్యక్తుల చుట్టూ తిరిగే వంకుడిత ప్రమోజనమే ప్రకటించుకుంది "

"సంస్థ నిర్మాణంపై అజమాయిషీ కోసం తెలిసిన ఎత్తుగడలు కనిపించాయి తన్న కాంగ్రెసు పునరుద్ధారణకి ఆత్మశుద్ధి, కృత నిశ్చయంతో ప్రయత్నం లేదు "

ప్రాభవం-పతనం

1909 చరిత్ర తర్వాత కాంగ్రెసులో పరిణామాలను పేర్కొంటూ 1969 లో సంస్థలోని యథా తథ వాదులను కాంగ్రెస్ వదిలివేయటమని ముందడుగు వేసింది, 1971 లోక్‌సభ ఎన్నికలలోనూ, 19/2 74 శాసనసభల ఎన్నికలలోనూ పార్టీని ఎన్నికలు విశ్వాసాలు కాంగ్రెసు అప్పటికే వయ వి స్తూన్న సంధాలో పుంగోగమించగలదని ప్రజలు విశ్వసించారు

అయితే పదే పదే వచ్చిన విజయాలు ఆత్మసంతృప్తికి దారితీశాయి మనం ఏం చేసినా సాగిపోతుందనే భావం మొదలయింది

ఇంకా హీనమయినదేమంటే కాంగ్రెస్ రాజకీయాలను ఎప్పుడూ వ్యతిరేకిస్తూ వంకుచిత వ్యక్తిగత లాభాల కోసం చూసుకుంటూ, పితృవాత్సల్యాలైన జిత్తులమారి వాళ్ళందరికీ కాంగ్రెస్ ద్వారాలు బార్లా తెరిచారు ప్రజల కోర్కెలను తెలుసుకోవడమనేదేలేదు అందువల్లనే కాంగ్రెస్ అధికారానికి గతిపట్టింది.

అంతఃపుర రాజకీయాలు

"అవకాశవాదులు ఇటుకు తెదువే పరమావధి అయినవారూ సంస్థలో చొరబడ్డారు కాంగ్రెస్ రాజకీయాలు అంతఃపుర రాజకీయాల స్థాయి కి దిగజారాయి ప్రజలతో సంబంధం పోయింది కాంగ్రెస్ శాఖలు కాగితం సంస్థ అయ్యాయి మురికొట్టాడలు ముంచెత్తాయి

ఎప్పటికీదిలోస్తే అది నిబంధన అయిపోయింది

అవాంఛితమైనవాయకులను నిర్మాణంలో అందలా తొక్కించారు "నిర్మాణంలో గుర్తింపు పొందాలంటే ఒకరుకు, అధికారం డబ్బు ముఖ్యమయ్యాయి తప్ప అసలు ఎవికి విలువలేకుండా పోయింది

కాంగ్రెస్ మొట్ట మొదట "వెనుకంజ" వేసిన తర్వాత పక్షీకరణలు పక్కదారు పట్టడం పరిణామం "సంపూర్ణ విప్లవం" ఉద్యమం, ఎమర్జెన్సీ ప్రకటన వచ్చాయి

శ్రీమతి గాంధీదే బాధ్యత

ఎమర్జెన్సీ రక్షణ కవచం కింద పైకి చక రాజ్యాంగేతర అధికార కేంద్రం దాపిచబడ్డాయి కాకన్ ఉద్యమంలాయి. దురదృష్టవశాత్తూ రాజ్యాంగ అధికార కేంద్రం దీనివలా వత్తిడూ వారికి లభించాయి. కనుక కాంగ్రెస్ ఎన్నికల మహావరాజయానికి దారితీసిన అత్యాచారాలు విషాదాలకు తెరుగులేని బాధ్యతను రాజ్యాంగ అధికార కేంద్రం ఎట్టి పరిస్థితిలోనూ తప్పించుకోలేదు

"నలుగురు మురా" "కాకపి" అంటూ అరచి వారిపై న్యాయమైన దాడులేకపోతే తప్పించు కోవాలంటే కుదరదు తప్పనిసరికి కాంగ్రెస్ వారందరికీ ముఖ్యంగా బాధ్యతాయుతస్థానాల్లో ఉన్న వారిపై ఉంటుంది కాపీ బలి పశువులకోసం వెతకడం వగపాదింపులకు దిగడం వల్ల ప్రయోజనం లేదు

జనతా ప్రభుత్వం

"పరిస్థితి ఇప్పుడెంతో తీవ్రంగా ఉంది జనతా ప్రభుత్వం త్వరలో అంతరించక తప్పదనాలో కూలిపోతుం దనుకోవడం దండగ ఎమర్జెన్సీ అత్యాచారాలు, మన సొంత పొరపాట్ల వల్ల వచ్చిన కాంగ్రెసు వ్యతిరేక వెల్లువపై జనతా అధికారంలో కొచ్చింది...

"అదే సమయంలో ముందున్న ప్రమాదాన్ని గ్రహించాలి ఈ జనతా కలయికలో సోషలిస్టు ఆశయాలను వ్యతిరేకించి వేర్పాటువాదాన్ని గట్టిగా బలపరిచే యథాతథ వాదులు బలీయంగా ఉన్నారు సోషలిజం ఆశయానికే ముప్పు వస్తోంది

అదే సమయంలో జనతా పార్టీలో చిత్తశుద్ధి గల సోషలిస్టులు తమ లక్ష్యాల కోసం దీక్షాదక్షతతో పోరాడి కష్టాలు పడిన సజాతి మనుషులున్నారు" అని పేర్కొంటారు.

పార్టీలో నిజమైన ఐక్యత ఉండాలంటే ఎమిస్టీ లక్ష్యంపై అంగీకారం, సైద్ధాంతిక స్పష్టత పాతివరికి గావే అది జరగాలి అని స్పష్టం చేశారు

విజయవాడలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్

విజయవాడ ఏప్రిల్ 17

ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా హైదరాబాద్ విజయవాడలో ఒక ఉప కేంద్రాన్ని నెలకొల్పాలని నిర్ణయించింది ఉభయ గోదావరి కృష్ణా జిల్లాలకు విజయవాడ ఉపకేంద్రం పరిధిలో ఉంటాయి. ఏప్రిల్18న రాష్ట్ర మధ్యంతర నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తారు

ఆంధ్రప్రదేశ్‌లో ఇంత నగరాల తర్వాత విజయవాడ ముఖ్యపట్టణం. రాష్ట్రానికి మధ్యలో ఉన్న ఈ పట్టణానికి రైలు, రోడ్డు, విమానయానం వంటి ప్రయాణ సౌకర్యాలున్నాయి. మద్రాసు, బొంబాయి, కలకత్తా న్యూఢిల్లీ వంటి ప్రధాన నగరాలను కలిపే రైల్వే జంక్షన్ ఈ మధ్య కొద్ది సంవత్సరాలుగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంచి కేంద్రంగా ఉంటోంది గుంటూరు, కృష్ణా జిల్లాలలో అన్నట్టి కరువు పరిస్థితులను రూపుమాపడానికి ప్రభుత్వ బ్రిటిష్ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ 120 సంవత్సరాల క్రితం ఇక్కడ ప్రవహిస్తున్న కృష్ణానదిపై బ్రాజ్ నిర్మించారు. కృష్ణా డెల్టా మండి ప్రస్తుతం సాలీనా రు. 120 కోట్ల వ్యవసాయోత్పత్తులు జరుగుచున్నాయి. నల్గొండ అదే సమయంలోనే గోదావరి డెల్టా కూడా ఉపయోగంలోకి వచ్చింది. సాలీనా రు. 100 కోట్ల వ్యవసాయోత్పత్తులు జరుగుచున్నాయి.

నాగార్జునసాగర రిజర్వాయర్ ఏర్పరచడం రెండు ప్రక్కలా కాలువలు త్రవ్వడంతో నల్గొండ, ఖమ్మం, కృష్ణా గుంటూరు, ప్రకాశంజిల్లాలలో అదనంగా 30 లక్షల ఎకరాల భూములకు నీటి పారుదల వసతులు లభించాయి. అనేక మంది అనుభవజ్ఞులైన, అర్హులైన ఇంజనీరింగ్ సిబ్బంది విజయవాడ దగ్గర ఈ నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర నీటి పారుదల శాఖలో పని చేస్తున్నారు (సమర్థవంతుడైన మంత్రి సహాయం అందిన తర్వాత మరికొన్ని నిర్మాణాత్మక మైన కార్య క్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది వీటికై నిపుణులైన ఇంజనీరింగ్ సిబ్బందిని వలచోటనియమిస్తున్నారు. అంతే కాక సమీప భవిష్యత్తులో విజయవాడ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో కొన్ని మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టులు, వరద నివారణ రిజర్వాయర్ల నిర్మాణం జరపాలని యోచన ఉన్నది

జాతీయ, రాష్ట్ర రహదారుల విస్తరణ, అభివృద్ధి ప్రతిపాదనలు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయి. విజయవాడ ఏలూరు కాకినాడ ప్రాంతాలలో మూడు రోడ్లు, భవనాల వర్కిల్స్ ఉన్నాయి. పాంతికేకంగా నైపుణ్యం కలిగిన సిబ్బంది ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు ఆపరేషన్ వర్కిల్ విజయవాడ ప్రధాన కార్యాలయం. థర్మల్ ప్రాజెక్టు నిర్మాణానికై ఇంజనీరింగ్ సిబ్బందిని ఉపయోగిస్తోంది. ఆ కారణంగా యాక్కడ నిపుణులైన విద్యుత్ శక్తి సివిల్ ఇంజనీర్లు పున్నారు.

ఆంధ్రప్రదేశ్ విజయవాడలో నిర్మించ తలపెట్టిన రైల్వే ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు, మార్షలింగ్ యార్డు, రైల్వే వ్యాగన్ వర్క్షాపుల కోసం పెద్దసంఖ్యలో సాంకేతిక సిబ్బంది సమీకరించబడ్డారు కొలికమ్యూనికేషన్ సంబంధాలు మరింత అభివృద్ధిపరచబడుతున్నాయి. విస్తృతం చేయబడుతున్నాయి.

కాకినాడ, తణుకు, విజయవాడలలో పాలిటెక్నిక్ కళాశాలలున్నాయి. కాకినాడలో ఇంజనీరింగ్ కాలేజి కూడా వుంది. అనేక మంది పెన్ షనర్లు, పోస్టుగ్రాడ్యుయేట్ సాంకేతిక సిబ్బంది వున్నారు

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, రాష్ట్ర పౌరసరఫరాల అభివృద్ధి కార్పొరేషన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ, రాష్ట్ర నిర్మాణాల కార్పొరేషన్ లాంటి పెద్ద ప్రభుత్వ సంస్థలున్నాయి. ఉపకేంద్రం స్థానిక తలపెట్టిన ఈ కేంద్రం చుట్టుప్రక్కల ప్రాంతాలలో రోడ్లు, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు పెంపొందించ బడుతున్నాయి.

ఇంత అనుకూల వాతావరణంఉన్న కారణంగా ఇక్కడ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా, ఉపకేంద్రం స్థాపించడం గురించి మరింతగా వత్కాంక్షించి చేపట్టవలసిన అవసరంలేదు. పైన తెలపబడిన వివిధ అభివృద్ధి రంగాలలో అవసరమైన ఇంజనీరింగ్ సిబ్బందిని సమీకరించడంలో ఉపకేంద్రం గొప్ప పాత్ర వహిస్తుంది ప్రస్తుతం నెలకొల్పి తలపెట్టిన విజయవాడ ఉపకేంద్రంలో దీనికి అనుబంధించ బడిన నాలుగు జిల్లాలకు చెందిన 300 మందికార్పొరేట్ సభ్యులంటారు, పైన తెలపబడిన అభివృద్ధి రంగాలలో పెద్ద సంఖ్యలో నియమింప బడుతున్న ఇంజనీరింగ్ సిబ్బంది మూలంగా ఈ సంఖ్య మరింతగా పెరిగి అపరిమితమవుతుంది.

పరిశ్రమల సబ్ కమిటీల కొనసాగింపుకై నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 17

పరిశ్రమలకు సంబంధించిన పాలక స్థాయి సబ్ కమిటీలను ఎన్నటిలాగే కొనసాగించాలని ఇటీవల సమావేశమైన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సంఘం నిర్ణయించింది.

తాళి జూట్, చేనేత పరిశ్రమల కొరకు సబ్ కమిటీ, పంచదార, పొగాకు, సిమెంటు వగైరా పరిశ్రమల కొరకు సబ్ కమిటీ, ఇంజనీరింగ్, రవాణా, పేపర్, ప్రింటింగ్ పరిశ్రమల కొరకు సబ్ కమిటీ దౌర్గు గనులు, గ్లాస్, కెమికల్స్ వగైరా పరిశ్రమలకు మరొక సబ్ కమిటీ వున్నాయి.

ప్రతి సబ్ కమిటీలోనూ యూనియన్ తరపున ముగ్గురు సభ్యులు, మేనేజ్‌మెంటు తరపున ముగ్గురు సభ్యులు వుంటారు.

అయా పరిశ్రమల్లోని సమస్యలను పరిశీలించి వివరాల పరిష్కారానికి సిఫారసులు చేయడానికి గాను ప్రభుత్వం పై పాలగు సబ్ కమిటీలను నియమించాలని నిర్ణయించింది

పాలగు సబ్ కమిటీలకు లేబర్ కమిషనర్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు కాగా బీడీ జూట్, చేనేత పరిశ్రమల సబ్ కమిటీల్లో మేనేజ్‌మెంట్ ప్రాతినిధ్య సభ్యులుగా ఆర్. ఎమ్ పాత్రో, ఆర్. రామానందరావు ఎమ్ అర్ కృష్ణ, కార్మిక ప్రాతినిధ్య సభ్యులుగా నవాబ్‌ఖాన్ (ఐ. ఎన్. టి యు సి.) ఎం. వి. ఎస్. కవర్తి (ఎ. పి టి. యు. సి) ఎస్. రాఘవేంద్రరావు (హెచ్ ఎం ఎస్), ఇంజనీరింగ్, రవాణా, పేపర్, ప్రింటింగ్ పరిశ్రమల సబ్ కమిటీలో మేనేజిమెంటు తరపున సభ్యులుగా జడ్. హెచ్ అన్సారీ, జనకరాజు, హరికిషన్ మల్హాసీ, కార్మికుల తరపున మహమ్మద్ గౌసీ (ఐ యన్. టి. యు. సి) జోస్యభట్ల సత్యనారాయణ (ఎ. పి టి. యు. సి), ఎస్ టి. గిరి (హెచ్. ఎం. ఎస్), బొగ్గుగనులు, గ్లాస్, కెమికల్స్ పరిశ్రమల సబ్‌కమిటీలో యాజమాన్యంతరపున సభ్యులుగా ఎ శి తలాపీ, పి. వి తిరాజు, సురేందర్‌సింగ్, కార్మికుల తరపున సభ్యులుగా బి ఎస్. మల్లిఖార్జునరావు (ఐ యన్. టి. యు. సి), ఎం నిశదం (ఎ. పి. టి యు సి). యస్. బి గిరి (హెచ్ యం. యస్) వ్యవహరిస్తారు.

సహాయక దేశాలు

(1 వ పేజీ తరువాయి)

177 5 కోట్ల డాలర్ల సహాయం అందిచేయటానికి సహాయక దేశాల బృందం అంగీకరించింది

భారత ఆర్థిక వ్యవస్థను అందనా వేయడంలో ప్రపంచ బ్యాంకు సంతృప్తికరంగా వున్న భారత పరిస్థితిని, (ఆహార నిల్వలు, విదేశ మారక నిల్వలు) పరిగణనలోకి తీసుకున్నది అభివృద్ధిని త్వరితం చేయటానికి ఈ వనరులను సద్వినియోగంగా భారత్ వినియోగించు కొనటానికి భారత్ మార్గాలను అన్వేషించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

1976-77 సంవత్సరంలో జాతీయ ఉత్పత్తి అభివృద్ధి రేటు రెండు లేదా మూడు శాతం కంటే మించక పోవచ్చునని ప్రపంచ బ్యాంకు అంచనా. ఎందుచేతనంటే ఆహార వుత్పత్తి గణనీయంగా తగ్గే అవకాశం వుంది అంతకు ముందు సంవత్సరంలో 12 కోట్ల టన్నుల మేరకు ఆహారధాన్యాల వుత్పత్తి జరిగింది.

అయితే వ్యవసాయ వుత్పత్తిలో పెరుగుదల ఈ లోటును పారిశ్రామిక అభివృద్ధి రేటుతో కొంతవరకు పూడ్చవచ్చునని అంచనా 1976-77 లో పారిశ్రామిక అభివృద్ధి రేటు 8 నుండి 10 శాతం వరకు పుండవచ్చునని అంచనా.

పారిశ్రామిక అభివృద్ధి రేటు గణనీయంగా పెరగటానికి ప్రతిత్వరంగా సంస్థలు ప్రధాన కారణం. అయితే ఉక్కు, బొగ్గు వంటి వస్తువులకు మాంద్యం ఏర్పడడం, బ్రాంచిపస్త్రాలతో వస్త్ర వి వి మయ వస్తువుల వినియోగం తగ్గడం ఉక్కువంటి రంగాలు మినహా యితర రంగాలలో ఉత్పత్తి వస్తువులలో ఉత్పత్తి శక్తి వినియోగం తక్కువగా వుండటం ఆందోళన కలిగిస్తున్నట్లు బ్యాంకు అభిప్రాయపడింది.

ఎగుమతుల విషయంలో భారతదేశం సాధించిన విజయాన్ని బ్యాంకు గుర్తించినట్లు తెలుపుతున్నది ఎగుమతులను ప్రోత్సహించటానికి రాయితీలను కొనసాగించటానికి అంగీకరించింది అయితే దిగుమతులు తీవ్రంగా తగ్గిపోయాయని యింత పరికరాల దిగుమతి పెరగడంలేదని అభిప్రాయపడింది.

ప్రత్తి, యితర వస్త్రాలు, పాదత్రాణాలతో సహా కొన్ని అత్యవసర వస్తువుల దిగుమతిని భారత ప్రభుత్వం యిటీవల సడలించింది.

మొత్తం లోటును తగ్గించడానికి విదేశ మారక ద్రవ్య నిల్వలనుండి రు 800 కోట్లు తీసుకోవాలని 1977 78 బాజ్కాలిక బడ్జెటులో ఆవకాశం కల్పించబడింది. ప్రాజెక్టు ప్రాజెక్టేతర దిగుమతుల విలువ మొత్తం పెద్ద మొత్తంలో యీ నిల్వల నుండి తీసుకోనవచ్చునని తెలుస్తున్నారు

ఇటువంటి చర్యవల్ల ద్రవ్యతలావుపై ప్రభావం ఎటువంటి ప్రభావం పడకుండా వస్తువులు విరివిగా అత్యవసరమైన అభిప్రాయం బ్యాంకుకుకూడా వున్నట్లు తోస్తున్నది.

భారతదేశం తలసరి ఆదాయం అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చినట్లయితే చాలా తక్కువగా వుందని, భారతదేశం దారిద్ర్య మంతలంలో వుందని అందుచేత ఆ దేశానికి పెద్ద విస్తృత సహాయం అందివ్వవలసిన ప్రపంచ బ్యాంకు వాదిస్తున్నది.

భారత విదేశమారక నిల్వల పరిస్థితి సహాయక దేశాల అస్థితి అర్థంచేయవచ్చునని చెప్తున్నారు అయితే భారతదేశంలో "ప్రజాస్వామ్యం పునరుద్ధరింపబడినందున "నూతన ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక ఆర్థిక దృష్ట్యా సహాయక దేశాల బృందం పెద్ద ఎత్తున సహాయానికి అంగీకరించవచ్చునని తెలుస్తున్నది.

అహార ధాన్యాలకు సంబంధించి బ్యాంకు క్రిందివిధంగా నూచిస్తున్నది. గరిష్ట స్థాయి ఆహారధాన్యాల నిల్వలను నిర్ణయించి మిగతా మొత్తాలను దిగుమతి వ్యవస్థకు లాభకరంగా పనిచేయడానికి వీలుగా ఉపయోగించవలసి వస్తుంది.

ఇస్కస్‌చే పక్షోత్సవం

—రాష్ట్ర కౌన్సిల్ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ ఏ ప్రిల్ 16

భారత్ సోవియట్‌తో దౌత్య సంబంధాలు కడుర్చుకొని 30

జాతీయ ఏకాభిప్రాయాన్ని సాధించిన భారత-సోవియట్ స్నేహసహకారాలు

కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ చుందర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 విద్య సమవర్తి స్వతంత్రంగా వుండే భారత-సోవియట్ మధ్య స్నేహ సహకారాలు 'పాక్షిక ప్రయోజనాల ప్రాతిపదికగా" ఎర్పడలేని పార్టీ పంథాతో విమిత్తం లేకుండా "కాయిక ఏకాభిప్రాయాన్ని ఇవి సాధించాయని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిలోక్ చంద్ర చుందర్ నేడిక్కడ చెప్పారు.

సామాజిక విజ్ఞానశాస్త్రాలలో సహకారానికి భారత-సోవియట్ సంయుక్త కమిషన్ ద్వితీయ సమావేశాన్ని ఆయన ప్రారంభించారు.

మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి గత మూడు దశాబ్దాలుగా సోవియట్ ఒక మంచి అర్థం చేసుకొనే మిత్రుడిగా వ్యవహరించిందని మన అనుభవాలు తెలుపుతున్నాయని డా॥ చుందర్ అన్నారు.

1974 అక్టోబరులో భారత-సోవియట్‌ల మధ్య కుదిరిన సాంస్కృతిక మార్పిడి ఒప్పందం క్రింద ఈ సంయుక్త కమిషన్‌ను నెకొల్పడం జరిగింది. కమిషన్ ప్రథమ సమావేశం 1975 మే లో మాస్కోలో జరిగింది.

సంయుక్త కమిషన్ మొదటి సమావేశంలో యితర విషయాలతో పాటు స్కాలర్ల మార్పిడి, ఎదురులేని మార్పిడి రెండు దేశాలలో సోషల్ సైన్సెస్‌లో ఎక్కువ అధ్యయనం అబ్‌స్ట్రాక్ట్ తయారు చేయడం రంగాలలో సహకారానికగల అవకాశాలను గుర్తించింది.

రెండు ముగియనున్న కమిషన్ రెండవ సమావేశంలో గత రెండు సంవత్సరాలలో సహకార కార్యక్రమాలు ఎలా తీసుకున్నదీ సమీక్షించాలని ప్రతిపాదించింది. ఈ కార్యక్రమాలను అనుసరించడంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించాలన్న ఈ విషయాన్ని కూడా సమావేశం పరిశీలిస్తుంది.

స్వతంత్ర భారత్‌లో సామాజికశాస్త్రాలు ఒక ప్రధాన పాత్రనే పోషించాయని, ప్రజాతంత్ర విలువల నిర్మాణంలో కూడ విద్య ఒక ప్రధాన పాత్ర నిర్వహిస్తుందని డాక్టర్ చుందర్ చెప్పారు.

దేశం ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం ఉన్నాయని, వాటికి సంతృప్తికరమైన పరిష్కారాలు కనుగొనడం మంచి విద్యను కల్పించడంలో మరియు ఉన్నదని ఆయన చెప్పారు. గడచిన 30 సంవత్సరాలలో దేశం విద్యారంగంలో [illegible] సంతృప్తి సాధించినదని కాని [illegible] జీవనవలసింది ఎంతో వుందని [illegible] అవసరాలను సరిచేయవలసిందని [illegible] చుందర్ చెప్పారు.

[illegible] కమిషన్ విద్య [illegible] ప్రోత్సహించేందుకు గల వ్యవధి ఏర్పరాలను తయారు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన వెల్లడించారు.

రెండవ [illegible] కూడా మెరుగుపరచడానికి మిక్కిలి సారంగా వుండేటుందా [illegible]

ఈనెల 25 లోపుగా ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు

హైదరాబాద్, ఏప్రిల్ 16

రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లోని ఓటర్ల తమ పేర్లను ఈ నెల 25వ తేదీ లోపల నమోదు చేసుకోవాలని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. బి. లాల్ నేడు మరోసారి గుర్తు చేశారు.

ఓటర్లు తమ పేర్లను సరాసరిగా నమోదు చేసుకోవడంగాని, సరిదిద్దు కోవడంగాని జెయ్యాలని కోరారు.

సహకార డిప్లమో కోర్సు కాలం పొడిగింపు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 16

సహకారశాఖ జూనియర్ డిప్లమా కోర్సు శిక్షణా కాలాన్ని మూడు నెలల నుండి 6 నెలలకు పెంచవలసిన్నట్లు ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ యం. వీరారెడ్డి గెజిట్కాడ ఎత్రకా విలేకరులకు గోష్ఠిలో ప్రకటించారు.

గతంలో మూడు నెలల శిక్షణ పూర్తి చేసినవారు మరో రెండు నెలలు శిక్షణ పొందవలసి వుంటుందని ఆయన వెల్లడించారు.

1977 మే నుండి లాభదాయకమైన సొసైటీల కార్యక్రమాల నిర్వహణకు 7వేల మంది శిక్షణ పొందిన వ్యక్తులు కావలసి వుంటారని ఆయన తెలిపారు. ప్రస్తుతం వున్న 15 వేల సహకార రుణ సొసైటీలను 7 వేల లాభదాయకమైన సొసైటీలుగా కుదించి వేయవలసిన్నట్లు ఆయన తెలిపారు ప్రతి ఒక్క సొసైటీకి ఒక్కొక్క కార్యదర్శిని నియమించవలసిన్నట్లు వెల్లడించారు

కోఆపరేటివ్ సొసైటీల జాబితాలో రిజిస్ట్రార్ కమిటీ చైర్మన్ శ్రీ యం. రామారెడ్డి హైదరాబాద్ సహకార శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. యస్. నీలోదియా యీ కమిటీ కన్వీనర్. రాజమండ్రిలోని సహకార శిక్షణా కళాశాలను సందర్శించి యీ కమిటీ యివ్వదలచిన సలహాలను ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

సీలేరుకు నీటి సరఫరాపై మంత్రి రాజారాం వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఒప్పందం ప్రకారం సీలేరు జలవిద్యుత్ కేంద్రాలకు నీటి సరఫరా నిమిత్తం మూడు నాలుగు కోణాలలోగా ప్రభుత్వం నుండి సమాధానం రానట్లయితే తానే స్వయంగా వెళ్ళి దానికి సంబంధించిన మంత్రితో చర్చలకు దువ్వేశ్వర్ జయులు దెలుతానని విద్యుత్ శాఖ మంత్రి శ్రీ రాజారాం నేడిక్కడ ప్రకటించారు.

ప్రస్తుతం లోపాలలో వున్న రాష్ట్ర ప్రభుత్వ పి. యు. డి. శాఖ కార్యదర్శి జస్టిస్ మాన్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లతో, ప్రభుత్వం సంప్రదింపులకు ప్రయత్నాలు సాగిస్తున్నదని చెప్పారు.

ఒప్పంద ప్రకారం ఒరిస్సా నుండి సీలేరు ప్రాజెక్టులకు 2,200 క్యూసెక్కుల నీరు సరఫరా కావాలి. ఈ సంవత్సరం వర్షాలు సరిగా లేనందున జస్టిస్ మెహబూబ్ అండ్ రజనీకాంత్‌లతో గత సంవత్సరం ఈ కాలంలో 22 టి. ఎం. సి ల నీరు వుండగా ఇప్పుడు 9 టి.ఎం.సి.లు మాత్రమే నిల్వలేదని శ్రీ రాజారాం వెల్లడించారు.

జస్టిస్ 1600 క్యూసెక్కుల నీటిని విడుదల చెయ్యవలసిందిగా ఒరిస్సా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. కనీసం 700 నుండి 800 క్యూసెక్కుల నీరు ఎగువ, దిగువ సీలేరు విద్యుత్ కేంద్రాలకు అవసరమవుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వలు రాష్ట్రాలకుకూడా ఇప్పుడు విద్యుత్‌ను ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. (ఎ.ఎ.)

మహారాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యాలు

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

బొంబాయి, ఏప్రిల్ 16

మూడవ వేతనసంఘ నివేదిక అనంతరం కేంద్రప్రభుత్వం ఇటీవల విడుదలపరచిన సంబంధించి తన ఉద్యోగులకు కల్పించిన సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని మహారాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

1975 జనవరి నుండి ఈ సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేయాలని సమావేశానంతరం ముఖ్య మంత్రి శ్రీ యస్. బి. చవాన్ పత్రికలవారికి చెప్పారు. ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి అదనంగా రు. 1.76 కోట్లు ఖర్చవుతుంది.

బొంబాయి నుండి జౌళి మిల్లులు తరలించడానికి

బొంబాయిలోని జౌళి మిల్లులలో ఏ ఒక్కదానిని బొంబాయి మెట్రోపాలిటన్ ప్రాంతం నుండి తరలించడానికి మంత్రి వర్గం నిర్ణయించింది.

ఇలా తరలించడం అర్థికంగా జౌళి పరిశ్రమకు నష్టం కలిగిస్తుందని, అనేక కారణాల దృష్ట్యా ఆచరణ సాధ్యం కూడా కాదని ముఖ్య మంత్రి తెలిపారు.

గోల్వాల్కర్ అడుగు జాడల్లో ఆర్. ఎస్. ఎస్.

శ్రీ దేవోరస్ ప్రకటన

అమృతసర్, ఏప్రిల్ 16

ఆర్. ఎస్. ఎస్. తన కార్యకలాపాలను సాంస్కృతిక సామాజికరంగాలకు మాత్రమే పరిమితం చేస్తుందని ఆర్. ఎస్. ఎస్, అధినేత శ్రీ బాలాసాహెబ్ దేవోరస్ నిన్నఇక్కడ తెలియ చేశారు.

బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రయోజన రాజకీయాలలో పాల్గొనాలనే ఉద్దేశం ఆర్. ఎస్. ఎస్. కు లేదని అన్నారు. అంటే రాజకీయాలు ఆర్. ఎస్. ఎస్‌కు సంబంధమైనవి కావని అర్థంకాదని అన్నారు. గోల్వాల్కర్ నిర్దేశించిన దాటలో ఆర్. ఎస్. ఎస్. పయనిస్తుందని అన్నారు.

ఇటీవలి ఎన్నికలలో భారత ప్రజలు ప్రదర్శించిన రాజకీయ పరిణతిని ఆయన ప్రశంసించారు. ప్రస్తుత జనతా ప్రభుత్వం తప్పులు చేయకుండా ప్రజలు అప్రమత్తతతో వుండాలని అన్నారు. భయాన్ని దూరం బద్దిని విడనాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మణ్ముగం రాజీనామా ఉపసంహరణ

మద్రాసు, ఏప్రిల్ 16

డి.యం.కె మాజీ మంత్రి శ్రీ పి. యు. మణ్ముగం డి.యం.కె. పార్టీకి విన్న ఇచ్చిన రాజీనామాను ఉపసంహరించుకున్నారని నేటి వార్తా సంస్థ డి. ఎం. కె. కార్యాలయం ప్రకటించింది.

తన రాజీనామా ఉపసంహరణను ఒక లేఖద్వారా పార్టీ అధ్యక్షులు శ్రీ కరుణానిధికి పంపారని తెలిపింది.

డి. ఎం. కె. చీలికల చరిత్ర

మద్రాసు ఏప్రిల్ 17

1949లో కీర్తిశేషులు అన్నాదురై నాయకత్వాన డి ఎం కె ఏర్పడింది. 1960 లో సీనియర్ నాయకులు శ్రీ ఇ. వి. కె సంపత్ పార్టీకి రాజీనామా చేసి 'తమిళ నేషనలిస్టు పార్టీ' పెట్టుకున్నారు.

1967, 1971 ఎన్నికలలో పార్టీ పనితీరులో నాలుగు సంవత్సరాలతరువాత రెండవసారి పార్టీలో చీలిక ఏర్పడింది

1972 లో శ్రీ ఎం. జి. రామచంద్రన్ అనేకమంది సీనియర్ నాయకులు డి. ఎం. కె నుండి బయటికి వచ్చి అన్నా డి. ఎం. కె. ను ఎర్పాటు చేశారు అయితే అన్నా డి. ఎం. కె, అఖిలభారత అన్నా డి. ఎం. కె. గా మారింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అఖిలభారత అన్నా డి ఎం. కె తమిళనాడు ఎదుర్కొంది.

గత సంవత్సరం డి. ఎం. కె. ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నప్పుడు శ్రీయుతులు ఎ. రామచంద్రన్, కె. వి. మణియన్‌వంటి నాయకులు శ్రీ కరుణానిధి రాజీనామా చేయాలని డిమాండు చేశారు శ్రీ వెడుంనెడియన్ శ్రీ కరుణానిధిని బలపరచారు. అయితే ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో పార్టీ పరాజయం పొందడంతో ఆ దార్యతను నాయకులు, వహించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

చిన్న ఓగిరాలలో 38 ఇండ్లు దగ్ధం

విజయవాడ, ఏప్రిల్ 16

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ఉయ్యూరు మండలంలో నిన్న ఓగిరాలలో ఉపయోగపడి గుంటలకు అగ్ని ప్రమాదంలో 38 ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. పరిశీలనగా సుమారు 50 కుటుంబాల వారు నివసిస్తున్నారు. వీరంతా నిరాశ్రయులయ్యారు. ఈ ఇండ్లలో నివసించే వారంతా ఎక్కువగా కూలి నాలి చేసుకుని బ్రతికేవారు. చిన్న చిన్న రైతులు వున్నారు.

15 పట్టణాలలోని 500 బస్తాల వరి ధాన్యం మంటలకు ఆహుతయ్యాయి. ఒక గెడ మాత్ర, నాలుగు మేక పిల్లలు కూడా మృతిచెందాయి సుమారులక్షరూపాయలనష్టం జరిగివుండవచ్చునని అంచనా వేశారు. రెవిన్యూ అధికారులు పరిశీలన జరుపుతున్నారు. ఈ విషయం తెలిసిన అనంతరం కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ బొరుగు దేవమందిరం వెళ్ళి అక్కడి పరిస్థితిని చూచి వారికి సహాయపడ్డారు.

అక్కడి దుస్థితిని చూచి ఎక్కువగా నష్టం జరిగినందు వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీ దేవ సంపరం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (వి.ఎ.)

కృష్ణాజిల్లాలో చేనేత పారిశ్రామికుల దుస్థితి

మచిలీపట్నం ఏప్రిల్ 15

కృష్ణాజిల్లాలో ముఖ్యంగా మచిలీపట్నం తాలూకాలో చేనేత పరిశ్రమ దుస్థితి నెదుర్కొంటున్నది. వస్త్రోత్పత్తి దాదాపు (మాస్టర్ వీవర్లు) చేనేత పారిశ్రామికులకు నడుగులు ఇవ్వడం దాదాపు అసాధ్యమైనది. గత సంవత్సరం నుండి నూలు ధరలు పెరుగుతున్నాయి ఉదాహరణకి గత సంవత్సరం ఇదే కాలంలో ఒక రకం 60 నెంబరు నూలు 10 పౌనులు రు. 70 వుంటే అదే రకం ప్రస్తుతం రు 140లకు పెరిగింది. ఇతర రకాల ధరలు కూడా ఈ ప్రకారంగానే పెరిగాయి.

ఈ ధరలు ఇంకా పెరుగుతాయనే వుద్దేశ్యంతో మిల్లు యజమానులు, లోకల్ వ్యాపారులు నూలు విడుదల తగ్గించి వేశారు. ఈ పరిస్థితుల్లో ఎంత ధర పెట్టేరవ్వటికి నూలు దొరకడంలేదు. బట్టల విడుదల కూడా మందగించింది.

పై కారణాలన్నింటికంటే చేనేత పారిశ్రామికులకు పనిదొరకడం లేకపోయింది. అనేక మంది నిరుద్యోగులయ్యారు.

ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకొని నూలు ధరలు అదుపుచేసి. నూలు సరఫరా తగినంత చెయ్యాలని చేనేత పారిశ్రామికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. (వి.ఎ.)

గుడివాడలో ఆర్. టి. సి. సిబ్బందికి గృహ పథకం

గుడివాడ ఏప్రిల్ 16

గుడివాడ ఆర్. టి. సి. సహకార సంఘం సిబ్బందికి గృహ నిర్మాణ పథకానికి ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు నేడిక్కడ శంకుస్థాపన చేస్తారు.

గృహ నిర్మాణం గుడివాడ, పామర్రు, రోడ్డులో భారత ఆహార కార్పొరేషన్ గోడౌన్స్ ఎదుట జరుగుతుంది. మొత్తం 24 ఎకరాలు సేకరించారు.

ఇందులో ఎనిమిది ఎకరాలు రోడ్డు, పార్కుకు కేటాయించారు మిగతా 13 ఎకరాలు గృహ నిర్మాణానికి కేటాయించారు.

ఈ పథకం అమలులోకి రావటానికి ఆర్. టి సి డివిజనల్ మేనేజరు శ్రీ ఎన్. వెంకటరత్నయ్య, గుడివాడ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ షేక్ జహీరుద్దీలు ప్రోత్సహించారు.

నిజాం అండ్ అల్లాయిస్ టెక్నికల్ సంస్థ సిబ్బంది సమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 17

నిజాం అండ్ అల్లాయిస్ టెక్నికల్ సంస్థ సిబ్బంది 30 నుండి దీర్ఘకాలికంగా అనిశ్చితంగా వున్న తమ సమస్యలను మేనేజ్‌మెంటు, ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావడానికై మొన్న సమ్మె జేశారు.

అంతర్యుద్ధానికి దారితీసే భుట్టో చర్యలు

మాజీ మిలటరి ఉన్నతాధికార్ల విమర్శ

న్యూయార్క్, ఏప్రిల్ 16

1971 లో బంగాదేశ్‌లో యుద్ధం అంతరం పాకిస్తాన్ సమాధానగా శ్రీ జుల్ఫీ భుట్టో ఎదురు స్వీకరించేందుకు పరోక్షంగా పదిని ఇస్తాడు ఉన్నత సైనిక అధికారిని విస్మ భుట్టోను తీవ్రంగా విమర్శించారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పి గతంలో ఒకసారి జరిగిన సమ్మెలను ప్రస్తుతం అంతర్యుద్ధానికి దారి తీసేటట్లు వుంటాని వారు ఆరోపించారు

మేజర్ జనరల్ జహంగీర్ కరీమ్, లెఫ్టినెంట్ జనరల్ గుల్ హసన్ ఖాన్‌లు ఈ ఆరోపణలు చేశారు.

వారు కొద్దిరోజుల క్రితమే పదవీ విరమణ చేసారు. వారిద్దరూ రాయబారులుగా పనిచేశారు. వారిద్దరూ ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా ఎన్నికలనుగల్పించి జుల్ఫీ అనుసరిస్తున్న విధానాలను విరమించాలని వారు రాయబారం చేశారు.

జనరల్ యాహ్యాఖాన్ ప్రభుత్వంలో వారు ఎయిర్‌మార్షల్ ప్రధాన అధికారులుగా పనిచేశారు.

'న్యూయార్క్ టైమ్స్' పత్రిక మార్షల్ విలేకరి వారి రాజీనామాలపై ఇంటర్వ్యూ జరిపారు.

అబ్దుల్ రహీమ్‌ఖాన్ భుట్టోపదవి పోయిన సమయంలోనే అంతర్యుద్ధం జరగడానికి చేయు గలిగింది అంతా చెయ్యాలని" అని పేర్కొన్నారు.

జనరల్ గుల్‌హసన్ పోస్టు ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మిలిటరీలో సమ్మకం లేకుండాన్నారు.

జనరల్ గుల్‌హసన్‌కు ఎప్పటికీ పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం నెలకొనాలని భుట్టో హామీ యిచ్చినట్లు తెలుస్తుంది.

ఈ ఇద్దరు అధికారులను కాల్చివేసేందుకు కుట్ర పన్నినట్లు జరుగుతుందని సమాచారం వచ్చిన్నారని ఆయన చెప్పారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభమైన తర్వాత 800 మంది మృతి చెంది వుంటారని, 10 వేలమంది జైళ్లలో వేయబడ్డారని తెలిపారు.

పాకిస్తాన్‌లో పత్రికలపై ఆంక్షలు రద్దు

లాహోర్, ఏప్రిల్ 17

పత్రికలకు సంబంధించి పాకిస్తాన్‌లో అమలులో వున్న పత్రికలపై ఆంక్షలు ఎత్తివేస్తున్నట్లు భుట్టో ప్రభుత్వం ఆశ్చర్యం గొంతు పరంగా నిర్ణయం చెప్పింది.

మార్చి 7 ఏడవ తేదీన జరిగిన ఎన్నికలలో అక్రమాలు జరిగాయని, తరిగి ఎన్నికలు నిర్వహించాలని, ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తున్నారు, ఆందోళనలు జరుపుతున్న సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది.

రేపల్లె అప్పరి ప్రైమరీ స్కూలు వార్షికోత్సవం

రేపల్లె, ఏప్రిల్ 17

స్థానిక నేతాజీ అప్పర్ ప్రైమరీస్కూల్ వార్షికోత్సవం యీ నెల 7 వ తేదీన శ్రీ గద్దె వీర రాఘవయ్య అధ్యక్షతన జరిగింది.

పలువురు శ్రీయుతులు దాతలందరు నర సింహారావు, పిడిగ కామేశ్వరరావు, డా॥ పి. వెంకటేశ్వరరావు, నేతి వెంకటరమణ, గద్దె పూడి సూర్యనారాయణమూర్తి పాత్రలు పురోభివృద్ధిని గూర్చి మాట్లాడారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ నన్నపనేని రామారావుకు ఇనుకపల్లి కో ఆపరేటివ్ సొసైటీ వారు నూతన వస్త్రాలు పారితోషికాలు పూర్వ విద్యార్థి బృందం సూట్ కేస్ యిచ్చి వత్కరించారు.

నవలా రచయిత్రి కుమారి డా॥ కె. వి. కృష్ణకుమారి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ జెట్టి కన్యకాపరమేశ్వరరావు కుటుంబ సభ్యులు రు. 100 పారితోషికం పేరుతో పిక్చర్ టిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరము ఆరాధన జరిపి, కవి పండితులను సత్కరించడానికి వర్తమాన సమితి ప్రయత్నిస్తుందని సమితి అధ్యక్షులు తెలియజేశారు. సభానంతరము మౌనం పాటించారు.

'ఊహల ఊయల' నవలావిష్కరణ

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 17

స్థానిక శ్రీ తల్లం మెమోరియల్ హాలులో నవ్య సాహితీ సమితి ఇటీవల ఏర్పాటు చేసిన సాహిత్య సభలో శ్రీ ఎస్. సుబ్బారావు రచించిన 'ఊహల ఊయల' నవల ఆవిష్కరించబడింది.

నవలా రచయిత, న్యాయవాది శ్రీ కె. సుబ్బయ్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఎలయాకస్వామి (సంస్కృత కళాశాల సంస్కృత, ఆంధ్రోపన్యాసకులు) ప్రసిద్ధ కవి శ్రీ ఎ.వి. రమణయ్య నవలను ఆవిష్కరిస్తూ సామాజిక ప్రయోజనం, వక్రమని తెలుగు మడి కారంలో సాగిన యీ నవల బహుళ ప్రజాదరణ పొందగలదన్నారు.

సమితి కార్యదర్శి శ్రీ ఎ. సి. దస్తగిరి సభా పరిచయంచేస్తూ యువ రచయితలను, అజ్ఞాత రచయిత సాహితీ లోకానికి పరిచయంచేసి ప్రోత్సహించడమే తమ సమితి ఆశయమన్నారు.

శ్రీ బి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ రచయిత కేవలం పూహా లోకంలో విహరించే వాస్తవాలను విస్మరించకుండా, సామాజిక సమస్యలలో, ప్రగతి, సంస్కరణ, హృదయ స్పందన కలిగించే రచనలు చేసి, సమాజ నిర్మాణంలో మంచి ఇంజనీర్లు కావాలన్నారు.

ఇంకా శ్రీ బి యస్. నారాయణ, శ్రీ యం. వి. వెంకటరెడ్డి, శ్రీ సుబ్బారావు తెలిపారు.

ఆంధ్రలో మైలురాళ్లు నేషనల్ హైవేకు చేర్చని వైనం

హైదరాబాద్ ఏప్రిల్ 16

గత 28 సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని రోడ్లలో ఒక్క మైలురాళ్లు లేకపోవడం జరగడం ప్రభుత్వం నేషనల్ హైవేస్ క్రింద తీసుకోలేదు.

రాష్ట్ర లెజిస్లేటర్ వర్కర్ అకౌంట్స్ కమిటీ తన ఎనిమిదవ నివేదికలో అత్యంత ఆశ్చర్యకరమయినయీ సమాచారాన్ని తెలిపింది.

ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో కేంద్ర ప్రభుత్వానికి తెలియజెయ్యాలని ఆ కమిటీ సిఫారసు చేసింది. నేషనల్ హైవే క్రింద చేర్చవలసిన అవసరాన్ని గూర్చి తెలపుతూ, కడప-పోలూపూర్ - హైదరాబాద్ [మచిలీపట్నం రోడ్] బళ్ళారి బొంబాయిరోడ్లు అత్యావశ్యకం చెప్పారు, పార్వతీపురం-విజయనగరం, నాగపూర్-రాజమండ్రి రోడ్లనయినా నేషనల్ హైవే క్రిందకుతీసుకోవాలనిసిఫారసుచేసింది.

కవి శివశంకరునికి శ్రద్ధాంజలి

ఒంగోలు, ఏప్రిల్ 17

స్థానిక వర్ధమాన సమితి ఆధ్వర్యాన సుప్రసిద్ధ కవి స్వామి శివశంకరుడికి శ్రద్ధాంజలి కార్యక్రమం యీనెల 12 న నిర్వహించబడింది. సభకు శ్రీ చెడుపు సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. వేద ప్రవచనంతో సభ ప్రారంభమైంది. సభలో ఉన్నతస్థాయిని సర్వశ్రీ యం. వి. యస్. శర్మ, శ్రీ వానిలాల రామమూర్తి, శ్రీ ఈమని దయానంద, శ్రీ గుళ్ళపల్లి ఆదినారాయణ, డా॥ డాక్టర్ పారాదామనాథశాస్త్రి శ్రీ స్వామి శివశంకరుడు బహుముఖ పాండిత్య వైభవాన్ని, కవితా ప్రాశస్త్యాన్ని, తాత్విక సారమ్యాన్ని, వైయక్తిక గుణగణాలను ప్రకటించి శ్రద్ధాంజలి ఘటించారు. వారు స్వాతంత్ర్యోద్యమంలో నిర్వహించిన పాత్రను తెలియజేశారు. విరిస్మృతి చిహ్నంగా ప్రతి సంవత్సరము ఆరాధన జరిపి, కవి పండితులను సత్కరించడానికి వర్తమాన సమితి ప్రయత్నిస్తుందని సమితి అధ్యక్షులు తెలియజేశారు. సభానంతరము మౌనం పాటించారు.

చిన్నపిల్లల గ్రంథాలయం

స్థానిక మహిళా మండలిచే మహిళా మండలి ప్రాంగణంలో చిన్న పిల్లల గ్రంథాలయం నెలకొల్పి జరిగింది. ఇందులో మహిళా మెంబర్లచే తయారు చేయబడిన అల్లిక గుడ్డలు, చేతిగుడ్డలు మొదలగునవి విక్రయించారు. దీనికొనవాట్ కొన్ని నృత్యనాట్యకైన ఆటలు కూడా నిర్వహించారు. ఇందులో తినుబండారములు కూడా ఎర్పాటుచేసి విక్రయించారు. దీని వలన ఒక మెమ్మో రూపాయలు ఆదాయము వచ్చింది. కలెక్టరు సతీమణి శ్రీమతి భవాని స్వామినాథన్. మండలి కార్యదర్శి శ్రీమతి వి. లక్ష్మిసుందరమ్ అధ్యక్షత వహించారు. పట్టణ ప్రముఖులతో పాటు జిల్లా కలెక్టర్ శ్రీ స్వామినాథన్, డి. ఆర్. ఓ. శ్రీ నారాయణరెడ్డి, సబ్ కలెక్టరు శ్రీ వి.ఎస్. సంపత్ వగైరాలు పాల్గొన్నారు.

ఈ నెల 9వ తేదీన నిర్మాణ సహాయార్థం స్థానిక రామకృష్ణ థియేటర్‌లో "పొదుగింటి పిల్లకూలు" చిత్రం ప్రదర్శించ జేశారు.

నిర్బంధ పొదుపు రద్దు, బోనస్ పునరుద్ధరణకై డిమాండ్

నెల్లూరు డివిజన్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ కార్మికుల, ఎస్.ఎఫ్.పి.టి.ఇ. యూనియన్‌ల మహాసభల తీర్మానం

ఒంగోలు, ఏప్రిల్ 17

జనతాపార్టీ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలోచేసిన వాగ్దానాల మేరకు నిర్బంధ పొదుపు రద్దు చేయాలని, బోనసు పునరుద్ధరించాలని, కార్మిక సంఘాలతో ప్రమేయపు, ప్రభుత్వ అధికారుల దోరణిని ఉసంహరించి, ప్రజాస్వామికంగా ఎన్నికైన నాయకత్వాన్ని గుర్తించాలని, కార్మిక ఐక్యతకు తగిన విధంగా సహకరించాలని నెల్లూరు డివిజన్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ కార్మికులు, ఎస్ ఎఫ్ పి టి ఇ యూనియన్‌ల రెండవ సంయుక్త మహాసభలు డిమాండ్ చేశాయి.

ఒంగోలులో యిటీవల జరిగిన యీమహాసభలు వృత్తి పన్ను రద్దు చేయాలని కూడా కోరాయి.

రైల్వే, తంతి-తపాలా కార్మికులపై 1968, 1974 సమ్మెల సందర్భంగా విధించబడిన శిక్షలను రద్దు చేస్తామని ప్రకటించినందుకు మంత్రులు శ్రీ మధుదండావతే, శ్రీ కార్తి ఫెర్నాండెజ్‌లను అభినందిస్తూ తీర్మానించింది. అ బదులుకు మంత్రులు ఏ చిరుద్యోగి కోసం తంతి-తపాలా, రైల్వే కార్మికులను, రక్షిత కేంద్ర ప్రభుత్వోద్యోగులను ఏమీ చేయలేదో వారికి కార్యదర్శి శ్రీ కె ఎస్ పి ప్రసాద్ మరియు ఆ డివిజన్లను, ముఖ్యంగా అనంతరానికి పరిపూర్ణతతో సభ ముగిసింది.

వలసవాద నిర్మూలనతో అలీనదేశాల ఉమ్మడిపాత్ర

జపాన్, టాంజానియాల ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

వర్ధమాన, అలీన దేశాల ఉమ్మడి కృషి ఆఫ్రికా, మొత్తం ప్రపంచంలోని వలసవాద దోపిడీ దురాచారాలను నిరూపించడమన్నదే విశ్వాసాన్ని జపాన్ టాంజానియాలు నేడు వ్యక్తం చేశాయి. స్వేచ్ఛ కోసం జరుగుతున్న పోరాటం క్రమేణా దక్షిణ మానవ పోరాటం కాంతి యుగపు ఎదిగా విజయవంతం కావాలని తెలిపాయి.

ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న టాంజానియా ప్రధాన ఉపాధ్యక్షులు అలీద్ ఇంబే గౌరవార్థం ఇక్కడ జరిగిన విందులో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్. ఆఫ్రికాలో జరుగుతున్న విషాదకర పరిణామాలను, దీర్ఘకాలంగా సాగుతున్న వలసవాద దోపిడీని, అణచివేతను జాతి వివక్షతను మేము గమనిస్తూనే వున్నాము. అందుకనే అంతర్జాతీయ రంగంలో ఆఫ్రికా ప్రజల పోరాటాన్ని అత్యంత ముఖ్యమైనదని చెప్తూ వచ్చాము అని అన్నాడు.

టాంజానియా అభ్యర్థులు ఇంబే ప్రసంగిస్తూ ఆఫ్రికా సంపూర్ణ విముక్తి కోసం ఆఫ్రికా ఐక్యత సంఘీభావం పటిష్టం చేయడం ఇలా అనేకమంది ఆఫ్రికా విముక్తి పోరాటాలకు కూడా ఉపయోగపడుతుందని అయన తెలిపారు.

దక్షిణాఫ్రికా ఇంకా వర్ణవాద కేంద్రంగా వుండటంపట్ల, ఆఫ్రికాకు మాత్రమేకాక మొత్తం ప్రపంచ మానవాళికి హాని చేస్తూ ప్రమాదకరంగా వుండటంపట్ల శ్రీ దేశాయ్ విచారం వెలిబుచ్చారు. ఈ సమస్యకు భారత్ అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని ఆయన తెలిపారు.

మొరార్జీ-ఇంబేల చర్చలు

ద్వైపాక్షిక అర్థిక, సాంస్కృతిక సహకారంపై ప్రధాని మొరార్జీ, టాంజానియా ప్రధాన ఉపాధ్యక్షులు అలీద్ ఇంబే మధ్య నేడు రెండు గంటలపాటు విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయి.

ప్రధానమయిన అంతర్జాతీయ అర్థిక, రాజకీయ సమస్యలపై రెండు దేశాలమధ్య ఏకాభిప్రాయం వ్యక్తమయింది.

నిర్మాణాత్మక చర్చలు జరిగాయని, భవిష్యత్తులో సంప్రదించి ఈ చర్చలు మరికొంత ఆశలు రేకెత్తాయని అయితే అయితే రెండు

ముఖ్యమయిన ద్వైపాక్షిక సమస్యలైన, అంతర్జాతీయ పరిస్థితులపై కూడా చర్చలు జరిపామని అయన తెలిపారు.

విద్యుత్ కోత నుండి వార్తా పత్రికలకు మినహాయింపు

హైదరాబాద్ ఏప్రిల్ 16

ప్రస్తుత కోత కాలంలో విద్యుత్ కోత విధింపు నుండి వార్తా పత్రికలను, వార్తా సంస్థలను మినహాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

పబ్లిషర్ల వ్యక్తిగత నుండి వచ్చే అనేక విజ్ఞాపనలను దృష్టిలో ఉంచుకొని అనంతరం వాడుకోగల అత్యవసర స్వభావం దృష్ట్యా, విద్యుత్ కోత నుండి వీటి సరఫరా నిలుపుదల, అన్ని రకాల ఎల్. టి., రైల్వేకాంటి అత్యవసర సర్వీసులతో కూడా వార్తా పత్రికలను, వార్తా సంస్థలను విద్యుత్ కోత నుండి మినహాయించినట్లుగా రాష్ట్ర విద్యుత్ బోర్డును ప్రభుత్వం ఆదేశించింది

ఈ మినహాయింపు తక్షణమే అమలు లోకి వస్తుంది.

పరిపాలనాయంత్రంలో వేటి పాయంత్రం పత్రికా గోష్ఠిలో ఈ నిర్ణయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ ప్రకటించారు.

విద్యుత్ కోతను సాధ్యమైనంతమేరకు తగ్గించేందుకు మేము ప్రయత్నిస్తున్నాము. సంక్లిష్టమైన పరిస్థితి నెదుర్కొనేందుకు మరో 6 నుండి 8 వారాల వట్టవచ్చునని అయనన్నారు.

రైస్ మిల్లర్లు ఆయిల్ మిల్లర్లకు విద్యుత్ సరఫరా ఆర్డర్లకు బదులుగా డీలింబర్ లేక ఎల్పిరిని మాసాలలో నిర్మాణయ ప్రాతిపదికపై వారు విద్యుత్‌ను వినియోగించుటాన్ని అనుమతించనవసరంగా విద్యుత్ బోర్డు ప్రభుత్వం కోరిందని ఆయన తెలిపారు

గరిష్ట శక్తిని వినియోగించుకోవటానికి సంబంధించి పారిశ్రామికవేత్తలు చేసిన విజ్ఞాపనలను పరిశీలించాల్సిందిగా కూడా విద్యుత్ బోర్డును కోరడం జరిగిందన్నారు

విద్యుత్ శాఖ్రదన రోజుకు 600 మెగావాట్లకు చేరుకుంటే ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడం సాధ్యపడుతుందని ఆయన అన్నారు.

ప్రస్తుతం రోజుకు 470 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది.

అగ్గిపెట్టెలు, బీడీలు స్వాధీనం

ఎక్సైజ్ అధికారులచే

హైదరాబాద్ ఏప్రిల్ 15

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల కర్నూలుజిల్లా దోనలో ఈనెల 13 14 తేదీలలో సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపి 181 గ్రోసుల అగ్గిపెట్టెలను, 17 28 000 బీడీలను స్వాధీనపరచుకున్నారు.

రు. 4 వేల రూపాయల ఎక్సైజ్ డ్యూటీని ఎగవేసినందుకుగాను వీటిని అధికారులు స్వాధీనపరచుకున్నారు

హైదరాబాద్ నగరంలో అగ్గిపుల్లలు తయారుచేసే కంపెనీ నుండి 78 రకాల అగ్గిపెట్టెలను కూడా అధికారులు స్వాధీనపరచుకున్నారు

సెంట్రల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కలెక్టర్ పర్యవేక్షణలో సూపరింటెండెంట్ నాయకత్వాన ఈ దాడులు జరిగాయి.

రాష్ట్రప్రభుత్వాల అస్థిరీకరణకు కేంద్రప్రభుత్వ ప్రయత్నం: కాంగ్రెస్ కార్యవర్గం ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

రాష్ట్రాలలో రాజ్యాంగ బద్ధంగా పనిచేస్తున్న ప్రభుత్వాలను కూలద్రోయడానికి కేంద్రంలోని మిశ్రమ ప్రభుత్వం ప్రయత్నిస్తుండటం పట్ల కాంగ్రెసు కార్యవర్గం ఆందోళన వ్యక్తం చేసింది

ఇటువంటి తర్వ పహకారానికి బదులుగా సర్వనాశనం దారితీస్తుందని హెచ్‌రించింది.

లోక్‌సభ ఎన్నికలలో ఓటమి గూర్చి భవిష్యత్ కర్తవ్యాల గూర్చి కాంగ్రెస్ కార్యవర్గం నిన్న ఆమోదించిన తీర్మానం యిలా వుంది :

దేశంలోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి కారణాలను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పరిశీలించింది దేశ ప్రజలు కాంగ్రెసుకు విరివితరిగా తోడ్పాటు నిచ్చి అయిదు సార్వత్రిక ఎన్నికలలో ఏకయాన్ని పొందడానికి సహాయం చేసి, వారికి సేవచేయడానికి కాంగ్రెసుకు అవకాశ మిచ్చారు. యిటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభలో మెజారిటీ పార్టీగా ఎన్నిక గావడం లో కాంగ్రెస్ ప్రజలమయింది ఈ ప్రజాతీర్పును కాంగ్రెస్ సమక్షంతో గౌరవిస్తుంది ఎన్నికల సందర్భంగా కాంగ్రెసుకు సహాయపడిన ఆశలాదీ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు హృదయపూర్వకంగా కాంగ్రెస్ కృతజ్ఞతలు తెలుపుకొంది

ఈ ఓటమికి మా గౌరవమైన నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీ పూర్తి బాధ్యతను వహిస్తానని చెప్పారు. ఓటమికి బాధ్యత తనదేనని ఒప్పుకోవడం ప్రజా జీవనంలో వున్నత సాంప్రదాయాలను కలిగివుంది ఈ ఓటమికి బాధ్యతను తమతోపాటు మేము కూడా పంచుకొంటున్నామని ప్రజలకు చెప్పదలచాము మేం ఎదుర్కొంటున్న పరిస్థితిని అందరు వేసేటప్పుడు మహాత్మాగాంధీ జవహర్‌లాల్‌నెహ్రూలపలె మా నిష్ఠతను బహిరంగంగా ఒప్పుకోవడానికి మేం వెనుకాడబోవడం లేదు.

మాకు వ్యతిరేకంగా వచ్చిన ప్రజల తీర్పుకు కారణాలను పరిశీలించడంలో మా పార్టీ, మా ప్రభుత్వం ఎలిగిలను కూడా మేం పరిశీలించాం.

అత్యవసర పరిస్థితి కాలంలో కొన్ని దురదృష్టకరమైన ఘటనలు కాంగ్రెస్ ఓటమికి దారితీశాయన్నదిన్నా స్తవం అయితే మా ఓటమిని శేవలం అత్యవసర పరిస్థితితో ముడిపెట్టడం సరైనదికాదు. అత్యవసర పరిస్థితి కాలంలో ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవనం జేయడానికి, దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేయబడిన సాంఘిక సంస్కరణలు ముఖ్యంగా పేద రైతులు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు యివి తమ ముందున్న ప్రధాన లక్ష్యం.

కాంగ్రెసు ఎల్లప్పుడు కట్టుబడి వున్న మా జాతీయ లక్ష్యాల సాధనకు కృషి చేయడానికి మేం పునరంకిత మవుతున్నాం. జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్యం, పెక్యులరిజం, సోషలిజం ఈ లక్ష్యాలు. జాతీయ సమైక్యత భారత్ విద్రోహణ వికి, ప్రజా సమ్మతి భాగస్వామ్యంతో సామాజిక పరివర్తనలో ఉమ్మడి కర్తవ్యం, అసమానతలు తొలగించి ప్రజల ముఖ్యంగా పనివారలలో బలహీన వర్గాల ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడం, సామాజిక లక్ష్యం, పార్లమెంట్‌లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా జాతీయ లక్ష్యాలు ప్రమోజనాల కనుగుణంగా సేవ చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి మేం నిర్మాణాత్మక సహకారాన్ని అందిస్తాం ప్రతిపక్ష పార్టీగా ఈపాత ప్రజల ముఖ్యంగా పేద దళిత మైనారిటీ ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడానికి మా పై ఎంతో బాధ్యత వుంటుంది ప్రజల దీవాంధను చేపట్టడంలో అన్యాయాలను ప్రతిఘటించడంలో ప్రజల న్యాయమైన హక్కులకొరకు పనిచేయడానికి మేం వెనుకాడలేము.

మేం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మన ఎన్నికల ప్రణాళిక అమలు చేయడానికి తీవ్రంగా కృషి చేస్తాం. న్యాయమైన, సమర్థవంతమైన పాలనలేని ప్రభుత్వాలను అందించడానికి ప్రయత్నిస్తాం.

కొన్ని కారణాలతో రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరీకరణకు గురిచేసే క్రమాన్ని కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ప్రారంభిస్తున్న ధోరణులను కాంగ్రెస్ కార్యవర్గం అందోళనతో గుర్తిస్తోంది. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలు కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వంచే కూల్చివేయబడితే రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న పని ప్రాతిపదికగానే కేవలం వారి హామీల ప్రాతిపదికగా రాజకీయ ప్రయోజనాలకోసమే ఎన్నికలు జరపడం అవుతుంది. యిది మేం కట్టుబడివున్న జాతీయసహకారానికి బదులుగా పర్యవసిస్తుంది.

ప్రజలకు సేవచేసే చైతన్యాన్ని తిరిగి పొందడం, వారి భావాలను ఆకళించడం. అవసరాలను అర్థం చేసుకొని భారతజాతీయ కాంగ్రెస్ బాధ్యతాత్మక పాత్రను నెరవేర్చగలం.

కార్యకర్తల తక్షణ సమస్యలు

కాంగ్రెస్ కమిటీల, పార్టీ కార్యకర్తల తక్షణ కర్తవ్యాలపై కాంగ్రెస్ కార్యవర్గం అమోదించిన ప్రకటన పూర్తి పాఠం ఈ క్రిందివిధంగా వుంది:

కాంగ్రెస్ కార్యవర్గసమావేశం తర్వాత, తీర్మానాల అధారంగా జాతీయ పరిస్థితులను చర్చించేందుకు 1977 మే16 గాంధీజిల్లా కాంగ్రెస్ కమిటీల క్రియాశీల కార్యకర్తల సమావేశాలను నిర్వహించాలి.

కాంగ్రెస్ మౌలిక విధానాలు కార్యక్రమాలు, ప్రజలను సమీకరించే శక్తిగా కాంగ్రెస్ చరిత్రాత్మక పాత్రను, దేశ ఐక్యతా సమగ్రతను పటిష్టపరచం చేసే శక్తిగా పెక్యులరిజం సోషలిజం ప్రజాస్వామ్యం పరిరక్షణ ముందుకు తీసుకు పోయే సాధనంగా శక్తిగా సామాజిక మార్పుకు కాంగ్రెసును కొనసాగించాలి

20 అంశాల కార్యక్రమం అమలువల్ల లభించిన లాభాలను తిరిగి వివరించాలి. అయితే ఎన్నికల ప్రోరాటంలో కాంగ్రెసును బలపరిచిన వారిని మన పార్టీలో చేర్చుకొనేందుకు కృషి చేయాలి.

ఎమర్జెన్సీలో విధ్వంస వర్గాల వద్దకు వెళ్ళడానికి ముఖ్యంగా పేదవర్గాల వద్దకు వెళ్ళి వారిని కాంగ్రెస్‌లో ఎక్కువగా జేర్చాలి పంచాయతీ సమితి జిల్లా పరిషత్ స్థానాలలో పోటీ చేయడం వలన ఏర్పడిన అంతరంగిక సంక్షోభాన్ని గురించి చర్చిస్తుంది.

నిర్ణయించిన తేదీనే జనరల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని పార్టీ అధ్యక్షులు శ్రీ యం కరుణానిధి నే డిక్కడ పత్రికల వారికి తెలియచేశారు

శ్రీ కరుణానిధి నేడు జిల్లా నాయకులతోను పార్టీ సమాజ సభ్యులతోను చర్చలు జరిపిన సమాచారం ఈ సాయంత్రం వరకు తనకు శ్రీ నెడుంచెజియన్ నుండి ఇతరుల నుండి రాజీనామాలు అందలేదని తెలిపారు

శ్రీ నెడుంచెజియన్ రాజీనామాకు కారణం తానే అయితే తాను పార్టీ అధ్యక్ష స్థానాన్నుండి వైదొలగుతా నని ఆయనకు వ్రాసిన లేఖకు జవాబు ఇంతవరకు రాలేదని శ్రీ కరుణానిధి తెలియచేశారు.

శ్రీ నెడుంచెజియన్ నగరంలో లేనట్లు తెలియవచ్చింది.

ఇది యిలా వుండగా శ్రీ కరుణానిధికి, విన్న రాజీనామా చేసిన ఆయన మాజీమంత్రి వర్గ సహచరులకు సమాధ్య కుదుర్చడానికి మాజీ కాపన సభ స్పీకర్ శ్రీ కె గోవిందన్‌తో పాటు కొంతమంది మిత్రులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

"స్టేట్ బ్యాంక్ నిధులు కాంగ్రెసు వాడలేదు"

బొంబాయి ఏప్రిల్ 17

స్టేట్ బ్యాంక్ నుంచి కోట్లాది రూపాయలు కాంగ్రెసుపార్టీ లూటీ చేసిందని ఒక బొంబాయి వారపత్రిక ప్రచురించిన వార్త కేవలం "విరాధారమైనదని" ఆ బ్యాంకు ప్రకటించి ఒకరు అన్నారు.

ఎన్నికలకు ముందు, తర్వాత దాదాపు వంద కోట్ల రూపాయలకుపైగా బ్యాంకు నుంచి డబ్బు తీసి కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి ఖర్చుపెట్టారన్న వార్త సత్యం కాదని ఆయన అన్నారు.

ఏ పార్టీ ఎన్నికల ప్రచారానికి కూడా స్టేట్ బ్యాంక్ నిధులు వాడడం జరగలేదని ఆయన అన్నారు.

ఏ ప్రిల్ 24 న డి. యం. కె. జనరల్ కౌన్సిల్ సమావేశం

మద్రాసు ఏప్రిల్16

ఏప్రిల్ 24 న తంజావూరులో డి. యం. కె. జనరల్ కౌన్సిల్ సమావేశం పార్టీ వరాసకార్యదర్శి శ్రీ నెడుంచెజియన్‌తో సహా 5 గురు ప్రముఖ నాయకులు పార్టీకి రాజీనామా చేయడం వలన ఏర్పడిన అంతరంగిక సంక్షోభాన్ని గురించి చర్చిస్తుంది.

దొంగసారాయి పట్టివేత

భద్రాచలం, ఏప్రిల్ 16

ఖమ్మంజిల్లా గోగుగూడెం, ఎర్రబోడు, వండితావురం అంబనిపుం గ్రామాలలో ఎక్సయిజ్ అధికారులు ఆకస్మిక దాడులు జరిపి 397 లీటర్ల దొరకసారాను పట్టివేశారు.

ఈ సంకల్పంగా ముగ్గురు మహిళలతో సహా37 మందిపై కేసులు నమోదు చేశారు.

సారాయి తయారు చేసేందుకు ఉపయోగించే 775 లీటర్ల బెల్లాన్ను కూడా అధికారులు స్వాధీన పరచుకున్నారు.

మహారాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా వసంతరావుపాటిల్

బొంబాయి ఏప్రిల్ 16

మహారాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకుడుగా శ్రీ వసంతరావు దాదా పాటిల్ నేడు ఎన్నికయ్యారు.

శ్రీ పాటిల్‌కు 189 ఓట్లు రాగా ఆయనకు వ్యతిరేకంగా పోటీ చేసిన శ్రీ వి. జె మోహితేకు మహారాష్ట్ర ఆర్థిక మంత్రి) 84 ఓట్లు వచ్చాయి శ్రీ పాటిల్ కాపన సభ్యుడు కాదు.

నూతన నాయకుని ఎన్నుకునేందుకు సమావేశం నిర్ణయించిన సమయానికన్నా 25 నిమిషాలు ఆలస్యంగా జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యం ముఖ్యమంత్రి శ్రీ ఎస్ బి. చవాన్, మహారాష్ట్ర పి సి.సి అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. పిట్కేలు పాల్గొన్నారు.

సైకిల్ పందాలు

బందరులో ఈ నెల 24 న

బందరు, ఏప్రిల్ 17

బందరు లైన్స్ క్లబ్ సహాయంతో స్థానిక స్పోర్టింగ్ జన్ స్టిట్యూట్ ఈ నెల 24 వ తేదీన ఉదయం 5 45 గంటలకు 75 కిలోమీటర్ల సైకిల్ పందాలను నిర్వహించనుంది. కృష్ణాజిల్లాకు చెందిన వారు మాత్రమే ఈ పోటీలో పాల్గొనటానికి అర్హులు.

రూట్ . బందరు నుండి బందరు నుండి పల్లి పల్లి కూచిపూడి హామర్సుమీదుగా పోటీలో పాల్గొనేందుకు రు 5 లు చెల్లించాలి. పోటీలో పాల్గొనదలచిన వారు 24 వ తేదీ ఉదయం 5 15 గంటలకే హాజరు కావాలి,

ఇతర వివరాలను డైరెక్టరీ స్పోర్టింగ్ జిమ్ఖానా C/o డాక్టర్ డి సుబ్బారావు బందరునుండి తెలుసుకోవచ్చు.

బందరు పంచాయతీ సమితి సమావేశం

బందరు ఏప్రిల్ 17

బందరు పంచాయతీ సమితి జనరల్‌బాడీ సమావేశం ఇటీవల ఇక్కడి సమితి కార్యాలయంలో జరిగింది.

సమావేశంలో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ వి. కోటేశ్వరరావు మాట్లాడుతూ సమితి ఏరియాలో 12088 ఎకరాల భూమిని రాబి పంట క్రిందకు తేవడం జరిగిందని, ఎకరానికి సగటున 20 బస్తాలు, గరిష్టంగా 30 బస్తాలు పండ పండించినట్లు తెలిపారు.

సమితి ఏరియాలో ఎంపికచేసిన గ్రామాల్లో జాతీయ కార్యాలయం రు. 211 లక్షల రుణాలను మంజూరు చేశాయని. ఈ సంవత్సరం వసతులలో క్రిమి కీటకాది నిరోధక చర్యలు తీసుకోవడం వలన పంటలకు నష్టం కలగలేదని చెప్పారు.

మంగినపూడి ప్రాంతంలో జీడిమామిడి పాగుకు ఎకరానికి రు. 120 చొప్పున రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

వ్యవసాయ విస్తరణాధికారి శ్రీరాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాబి పంట తడబాత 70 రోజులు వ్యవధిలో పండేటి 9 మినుము పండించాలని రైతులను కోరారు. ఈ విత్తనాలు వ్యవసాయశాఖ వద్ద లభ్యమవుతాయని తెలియచేశారు.

మహిళా మండలి సభ్యులకు సగం ధర మీద 16 కిట్టు మిషన్లు సరఫరా చేయబడ్డాయని, కొంతమందిసభ్యులకు బాటులయినట్లు ఇవ్వబడ్డాయని సమావేశంలో తెలపబడింది. గుండుపాలెం మహిళామండలి భవన నిర్మాణానికై రు. 16 వందలు ఇవ్వడానికి ముందుకువచ్చిందని, వందాయితి రు. 2 వేలు విరాళంగా ఇచ్చిందని వి. మిత్రా 8 వేలు జిల్లా పరిషత్‌నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని తెలపబడింది.

సమితిలోని 42 పంచాయతీల్లో నూటికి నూరు పాళ్లు పన్నుల వసూలు చేయబడినట్లు తెలియచేశారు.

కుటుంబ నియంత్రణఆపరేషన్లుచేయించుకొన్నవారికులకు నై లాన్ చీరలు, ఇతర పరికరాలు కొనుగోలుకు రు. 8వేలు రుణాలు మంజూరు చేసినట్లు తెలియచేయబడింది.

ఇటీవల ఆపాసు మూలకంగా దెబ్బతిన్న 6 కర్మాగారాలకు అప్రోచ్‌లకు మరమత్తులు చేయాలని సమితి నిర్ణయించింది.

మాజీ మంత్రి వి. వి. నాయకి శ్రీ వసంతరావు పాటిల్‌ను ప్రత్యేక అహ్వానితులుగా పాల్గొన్నారు

శ్రీ పాటిల్ పేరును శ్రీ డి. లూన్ దేశాయ్ మాజీ మంత్రి వర్తిపాదించగా, శ్రీ ఎస్ డి గెడామ్ శ్రీ శివాజీరావు నిలాంగాకర్‌లు బలపరిచారు

శ్రీ మోహితే అభ్యర్థిత్వాన్ని శ్రీ ఎస్. ఎ. దేశముఖ్ ఏతిపాదించగా శ్రీ ఎస్ డి మాండ్లేకర్ శ్రీ బి ఎం భాగ్యార్, శ్రీ కేశవరావు రాణేలు బలపరిచారు

శ్రీ పాటిల్ పర్యేమ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ పార్టి నాయకుడు గత నవంబరులో తన 60 వ జన్మదినోత్సవం సందర్భంగా క్రియాశీల రాజకీయాల నుండి విరమించుకోవాలనే నిర్ణయంతో జనతాపార్టీ అధ్యక్షత్వానికి రాజీనామా చేశారు ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తీవ్ర పరాజయం పాలవడంతో "కాంగ్రెస్ ఆలయం తలుపులు మూసుకుపోతుండగా ప్రవేశించివుండ లేనట్లు" అని ప్రకటించారు

బందరు మిరాయి వర్తక సంఘ సమావేశం

మచిలీపట్నం, ఏప్రిల్ 17

బందరు పట్టణ మిరాయి వర్తకసంఘ సర్వసభ్య సమావేశం ఈనెల 10వ తేదీ సంఘ కార్యాలయంలో శ్రీ శిర్వెశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో శిర్వెశెట్టి సత్యనారాయణ అధ్యక్షులుగా, తాళా వెంకట్రావయ్య ఉపాధ్యక్షులుగా విడియాల సత్యనారాయణ కార్యదర్శిగా తంగాల వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శిగా మరో 7గురిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

"హోమియోపతి వైద్య సదస్సు"

బందరు టౌను హాలులో "హానిమన్" జన్మదిన సందర్భంగా స్థానిక హోమియోపతి సమితి ఆధ్వర్యమున సదస్సు జరిగింది.

మోడరేటర్‌గా శ్రీ కటుంబరావు (సీనియర్ అధ్యాపకులు గుడివాడ) వ్యవహరించారు.

సాయంత్రం జరిగిన సభకు శ్రీ ముసునూరి జగన్నాథరావు అధ్యక్షత వహించారు.

డాక్టరు బి. కె. రాజు డాక్టరు వీరభద్ర (గుడివాడ) కె నరసింహారావు, (చీరాల) ప్రభృతులు వివిధ అంశాలపై మాట్లాడారు.

అనంతరము జగర్లపూడి రావు వందన సమర్పణ చేశారు.

చిన్న వర్తకులపై మున్సిపల్ కంట్రాక్టర్ల దౌర్జన్యం

బందరులో రోడ్డు మార్జిన్‌పై కూరగాయలు, చేనలు తదితరాలను అమ్ముకుని, జీవించే చిన్న వర్తకులపై మున్సిపల్ కంట్రాక్టర్ల దౌర్జన్యాలు మితిమీరుతున్నాయి వారివల్ల కాంట్రాక్టర్లు మరింత అసహ్యంగా ప్రవర్తిస్తున్నారు.

గత రాత్రి శ్రీ గుండాబత్తుల అంజనేయులు అధ్యక్షతన ఈవర్తకుల సమావేశమై వారు తమ విరాళంగా ఇచ్చిందే వి. మిత్రా 8 వేలు జిల్లా పరిషత్‌నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని తెలపబడింది.

సమితిలోని 42 పంచాయతీల్లో నూటికి నూరు పాళ్లు పన్నుల వసూలు చేయబడినట్లు తెలియచేశారు.

కుటుంబ నియంత్రణఆపరేషన్లుచేయించుకొన్నవారికులకు నై లాన్ చీరలు, ఇతర పరికరాలు కొనుగోలుకు రు. 8వేలు రుణాలు మంజూరు చేసినట్లు తెలియచేయబడింది.

ఇటీవల ఆపాసు మూలకంగా దెబ్బతిన్న 6 కర్మాగారాలకు అప్రోచ్‌లకు మరమత్తులు చేయాలని సమితి నిర్ణయించింది.

గంటూరుజిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షుని మృతి

గంటూరు, ఏప్రిల్ 1.

గంటూరుజిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు శ్రీ గుట్టినేని రామస్వామి చౌదరి గత శనివారంనాడు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో మరణించారు.

ఈ నెల 11 న స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో శ్రీ గుడివాడ పుల్లారావు అధ్యక్షతన సంతాప సభ జరిగింది.

జిల్లా గ్రంథాలయ సంఘం కార్యదర్శి శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త స్వర్గీయ రామస్వామి చౌదరి గుణగణాలు గూర్చి ఉపన్యసించారు

సర్వశ్రీ టి వి. రమణయ్య ఆర్. యల్. నరసింహారావు వెలగా వెంకటప్పయ్య, సుందర కోటేశ్వరరావు అళ్ళరాపు య్య గ్రంథాలయోద్యమంలోను వ్యవసాయ రంగంలోను శ్రీ రామస్వామి చౌదరి చేసిన సేవలను కొనియాడుతూ, వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని ప్రకటించారు

గుడివాడ ఫ్యాక్టరీవర్కర్స్ యూనియన్‌సమావేశం

గుడివాడ ఏప్రిల్ 17

గుడివాడ ఫ్యాక్టరీ వర్కర్స్‌యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఈ నెల 10 వ తేదీన శ్రీ ఎ. హెచ్. అప్పల స్వామి అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నరసింహారావు మాట్లాడుతూ కార్మికులకు 1974-75 సంవత్సరం బోనస్ ఇంత వరకు చెల్లించడం జరగలేదని, కొంత మంది యజమానులు ప్రావిడెంటుఫండు చట్టాన్ని అమలుపరచకపోవడం, మరికొంత మంది వసూలుచేసిన ప్రావిడెంటుఫండు జమకట్టకపోవడం లాంటి అక్రమాలకు పాల్పడడాన్ని గురించి వివరించారు.

మురా కార్మికులకు రేటునిర్ణయించాలని, గ్రాట్యూటీ చట్టం అందరూ అమలుజరపాల్సి వుందని ఇందుకుకార్మికులుదృఢతతోపోరాటాలకు సన్నద్ధం గావాల్సిందిగా ఆయన కోరారు.

పై సమస్యలు పరిష్కారానికై, ఆందోళన జరపాలని, సమ్మె నోటీసు ఇవ్వాలని తీర్మానించారు.

కాగజ్‌నగర్ పేపర్‌మిల్లు యూనియన్‌తో యాజమాన్యం కొత్త ఒప్పందానికి రావాలి

ప్రభుత్వ జోక్యానికి పట్టణ యువజన సమాఖ్య విజ్ఞప్తి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 17

ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ పేపరు మిల్లులో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కార్మికుల యూనియన్, మేనేజ్‌మెంటు మధ్య ఒప్పందం కుదర్చాలని పట్టణ యువజన సమాఖ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

ఆ ప్రకటన ఈ క్రింది విధంగా వుంది:

పేపరు మిల్లులో దాదాపు ఆరు వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులో చిన్న కంట్రాక్టర్ల వద్ద పనిచేస్తున్న కార్మికులు కూడా రెండు వేలకు మించి వున్నారు. ఈ కంపెనీ కార్మికులకు సంబంధించిన యూనియన్-మేనేజ్‌మెంటు మధ్య ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఒప్పందం జరిగేది. 25 సంవత్సరాలనుండి కార్మికులకు బి యన్. టి, యు. సి. నాయకత్వం వహిస్తోంది.

1972 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రస్తుత చేనేత శాఖామంత్రి గెలుపొందడం జరిగి, వీరి నాయకత్వంలో క్రొత్తగా మరో బి యన్. టి. యు సి ఏర్పడి 73 జూన్‌లో అగ్రిమెంటు జరిగింది తిరిగి 76 జూన్‌లో మేనేజ్‌మెంటుకు బి ఎన్ టి యు.సి నాయకులకు మధ్య ఒప్పందం జరగాల్సి వుంది కాని రెండు యూనియన్‌లు వున్న ప్రతిపాదన రహస్య బ్యాలెట్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర కార్మికమంత్రి ప్రకటించడంతో ఈ ఒప్పందం జరగకుండా నిలిచిపోయింది. 77 జనవరి ఆఖరున జరిగిన రహస్య బ్యాలెట్ ఎన్నికలలో శ్రీ కె. వి. నారాయణరావు గెలుపొందారు

ఇప్పటికీ మూడు నెలలు గడిచిపోతున్నా ఒప్పందం మాత్రం జరగలేదు ఎన్నికలలో చేసిన వాగ్దానాలను గెలిచినతరువాత పూర్తిగా మరిచిపోయి కార్మికులపట్ల మొండి వైఖరిని ప్రదర్శిస్తూ కార్మికులను రెచ్చగొడుతున్నారు. ఫలితంగా ఇక్కడి కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగుతోంది

అందువలన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మేనేజ్‌మెంటు యూనియన్ నాయకుల మధ్య ఒప్పందం జరిగేలా చర్యలు తీసుకోవాలని బోనస్‌తోసహా సర్వాంగంగా పాటించే చేసిన చెల్లింపులు కార్మికులకు జరిగి యిస్తాయని స్థానికంగా పనిచేస్తున్న కార్మికులు యిప్పటి యువకులకు ఉపాధి కల్పించాలని యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ రామస్వామి, కార్యదర్శి శ్రీ జి రాజన్నలు విజ్ఞప్తి చేశారు.

ఒకే భాష, ఉమ్మడి లిపి ఆవశ్యకత : మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దేశంలో సాంస్కృతిక సంబంధాలు పటిష్టం చేసేందుకు ఒక సంధాన భాష ఉమ్మడి లిపి అవసరమని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ నొక్కిచెప్పారు

అయితే ప్రజలను ఒప్పించి, వారి బచ్చిక పహకారం ద్వారానే ఈ ఉన్నత లక్ష్యం సాధించాలని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే వారగ లిపి మహాసభకు ఆయన అధ్యక్షత వహించారు. అంతకు ముందే సభను జాతీయ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రారంభించారు.

"హిందీలిపిగాని నాగరి లిపిగానీ ఒప్పుకోవలసినదిగా ఎవ్వరినీ నిర్బంధించే సమస్య లేదనీ దీని ప్రాధాన్యతను ఇతరులు గుర్తించేవరకు మనం సహనంతో కృషి చేస్తూ వేచిక్షించాలనీ మొరార్జీ అన్నారు.

ఒక భాషను ఒప్పుకోవలసిందిగా వత్తిడి చేస్తే అది భాషల అభివృద్ధిని పెంపొందించడం కాక విరుద్ధ పరిణామాలకు దారితీస్తుందన్నారు.

హిందీయేతర రాష్ట్రాలపై తాను బలవంతంగా హిందీని రుద్ద మన్నట్లు దక్షిణాదిన కొంత దురభిప్రాయం ఏర్పడినందున తాను విషయాన్ని స్పష్టం చేస్తున్నానని అన్నారు. పై విధంగా చేసే ప్రశ్నలేదని అన్నారు.

సంధాన భాష స్థానాన్ని మరే యితర భారతీయ భాష స్వీకరించినా తనకు అభ్యంతరం లేదని అన్నారు.

మొత్తం జనాభాలో మూడు లేదా నాలుగు శాతం ప్రజలు అర్థం చేసుకొనే భాష ఈ స్థానాన్ని ఎలా ఆక్రమిస్తుందని ఆయన అన్నారు.

తమతో విభేదించేవారిని కలుసుకొని, తమ అభిప్రాయాలు వారు అర్థం చేసుకొనే విధంగా చూడాలని సమావేశం కర్తలకు ఆయన సూచించారు.

నా గారిలిపికి ప్రచారం అవసరం.ఇందులో సందేహం లేదు. ఈ అవసరాన్ని అంగీకరించేవారికిది ఆమోదయోగ్యమయిందనుకోవడం సరిగాదు. భాషా సమైక్యత దేశం ఎదిష్టతకు మూలమన్నారు.

మరో భాషను పలంగా పెట్టి దేవనాగరిని ప్రచారం చేస్తారని ఆందోళన ఎవ్వరికీ అక్కరలేదని అంతకు ముందు శ్రీ జెట్టి అన్నారు.

తమ తమ భాషల అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్రాలకు రాజ్యాంగం పూర్తి అధికారం మిచ్చింది, వివిధ భారతీయ భాషలను సన్నిహితం చేయడంలో దేవనాగరి లిపికి ముఖ్యపాత్ర ఉంది. ఉమ్మడి లిపి ఏకాపకూ అంతిమం కాకోడు పైగా వివిధ భాషలను ఇది సమన్వయం చేస్తుంది.

అంతకుముందు నగరిలిపి సరిపడే అధ్యక్షుల సభ నిర్వహకులైన డాక్టర్ శ్రీమన్నారాయణ ప్రసంగించారు. కేసీ నారాయణతో రెండేళ్ళ క్రితం తమ సంస్థను ప్రారంభించామన్నారు వారిని ఉమ్మడి లిపిగాచేసే ప్రచారానికి, హిందీని జాతీయభాషచేసే ప్రచారానికి సంధానం కూడదని ఆయన స్పష్టం చేశారు.

నాగరి కేవలం హిందీ ల

రేడియో

మంగళవారం - ఏప్రిల్ 19
శక 1899 - చైత్ర 29

హైదరాబాద్-ఎ

ప్రసారము I
6.00 వందేమాతరం, 6.55 ప్రభాతం జిల్లా సమాచార లేఖ; 7-30 చిత్రసీమ; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II
12-05 ఎమ్. యల్. ప్రభల్ల - గానం; 12.20 హిందీ పాఠం; 1.00 చిత్రసీమ; 2.10 ప్రసార సమాప్తి.

ప్రసారము III
1 15 సంగీత సుధ - టి. చౌడయ్య - వయోలిన్; 8 00 నాటిక; 9 30 వేషనల్ ప్రోగ్రామ్ అప్ టూస్; 9 45 రాగం తానం, పల్లవి; 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

ప్రసారము I
5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచార లేఖ; 7.45 చిత్రతరంగిణి; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II
11.45 చిత్రతరంగిణి; 12.05 పద్మావతీ కేశవరావు - వయోలిన్; 1.10 చిత్ర తరంగిణి; 2.10 చిత్ర తరంగిణి; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III
5.15 శాస్త్రీయసంగీతం; 5 30 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం); 5 45 హిందీ పాఠం; 8-00 నాటిక; 8 35 సౌండ్ పొగడ; 9.45 స్పాట్ లైట్; 9 30 వేషనల్ ప్రోగ్రామ్ అప్ టూస్; 9.45 రాగం తానం, పల్లవి; 10.30 ప్రసారసమాప్తి

సి. ఎఫ్. డి. కార్యవర్గ సభ్యునిగా శ్రీ బ్రిష్ బాన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

పంజాబ్ శాసనసభ్యుడు శ్రీ బ్రిష్‌భాన్‌ను ప్రజాస్వామ్య కాంగ్రెసు జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించినట్లు సి. యఫ్. డి. ఒక ప్రకటనలో తెలిపింది.

సి. ఎఫ్. డి. లో చేరిక

ఢిల్లీ, హర్యానా రాష్ట్ర పార్శ్వర్తి బ్లాక్ అధ్యక్షుడు శ్రీ కె. కె. తుహాన్ పార్శ్వర్తి బ్లాక్‌కు రాజీనామాచేసి ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరారు హర్యానా రాష్ట్రానికి చెందిన వెయ్యి మంది, ఢిల్లీ రాష్ట్రానికి చెందిన రెండువేల మంది కూడా పార్శ్వర్తి బ్లాకు రాజీనామా చేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్‌కు రాజీనామాలు

ఎ. ఐ. సి. సి. సభ్యుడు శ్రీ జెడయానంద్ (పుదుచ్చేరి) హర్యానా మాజీ ఆర్థిక మంత్రి శ్రీమతి ఓం ప్రభాజైన్‌లు కాంగ్రెసుకు రాజీనామాచేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరారని ప్రజాస్వామ్య కాంగ్రెస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

అఖిలభారత దళిత వర్గాల ఫెడరేషన్ యు. పి. శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీమహేందర్ కుమార్ భాగ్‌కూడా 500 మంది అనుచరులతో కాంగ్రెసుకు రాజీనామాచేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరారని ఆ ప్రకటన తెలిపింది.

లారెన్స్, స్నేహలత కేసులపై న్యాయ విచారణ : కర్నాటక ప్రభుత్వ నిర్ణయం

బెంగుళూరు ఏప్రిల్ 17

అత్యయిక పరిస్థితి కాలంలో ప్రస్తుత కేంద్ర కమ్యూనికేషన్లు మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ సోదరుడు శ్రీ లారెన్స్ ఫెర్నాండెజ్, శ్రీమతి స్నేహలత రెడ్డిలపై పోలీసులు జరిపిన మితిమీరిన దౌర్జన్యాలపై న్యాయ విచారణ జరిపించాలని కర్నాటక ప్రభుత్వం నిర్ణయించింది.

వీరిని మీసా కింద- అరెస్టు చేశారు. శ్రీమతి స్నేహలత రెడ్డి జైలు నుండి విడుదలయిన కొద్ది రోజులకు మృతిచెందారు

రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ దేవరాజ్ అర్సు నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఏప్రిల్ ఏడవ తేదీన రాష్ట్ర లెజిస్లేచర్ సమావేశంలో హామీ యిచ్చినట్లు పేర్కొన్నాడు.

విచారణ కమిటీకి ఎవరు నాయకత్వం వహిస్తారని ప్రశ్నించగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు సంప్రదించి అనంతరమే నిర్ణయించడం జరుగుతుందన్నారు.

ఫెర్నాండెజ్‌కు ఘన స్వాగతం
యూరప్ సోషలిస్టు నాయకులచే

ఆమ్‌స్టర్‌డామ్ ఏప్రిల్ 17

రెండు రోజుల పాటు జరిగే సోషలిస్టు ఇంటర్నేషనల్‌లో పాల్గొనేందుకు ఇక్కడకు వచ్చిన భారత కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌కు యూరప్ సోషలిస్టు నాయకులు ఘన స్వాగతం పలికారు.

సోషలిస్టు ఇంటర్నేషనల్ అధ్యక్షులు శ్రీ ఫ్రాంజ్ ఆస్ట్రేలియా ఛాన్సలర్ బి, క్రెస్కీ, నెదర్‌లాండ్ మాజీ విదేశాంగ మంత్రులను కలుసుకున్నపుడు వారు ఫెర్నాండెజ్‌కు అభినందనలు తెలిపారు.

మారిషస్ ప్రధాని సర్ శివసాగర్ రామ్‌గులామ్ డెన్మార్క్ సిల్లాండ్ సోషలిస్టు నాయకులను కూడా శ్రీ ఫెర్నాండెజ్ యిక్కడ కలుసుకున్నారు.

తనపై ఆరోపణలకు శ్రీ భగత్ ఖండన

పాట్నా, ఏప్రిల్ 17

రాజధాని నగరంలో తనకు మూడు గృహాలున్నవని కొందరు రోజుల క్రితం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్, బీహార్ సి. సి. సి అధ్యక్షులు శ్రీ కేదార్ పాండే చేసిన ఆరోపణలను లోక్‌సభ మాజీ స్పీకర్ శ్రీ బలిరామ్‌భగత్ నిన్న ఖండించాడు.

తనకు ఢిల్లీలో ఒక్క గృహం మాత్రమే వున్నదని, అది తన భార్యపేర వున్నదని, 10 సంవత్సరాల క్రితం అన్నటి ప్రధాని శ్రీమతి గాంధీ అనుమతితోనే ఈ గృహ నిర్మాణం జరిగిందని అయన తెలిపాడు. అదాయపు పన్ను అధికారులు కూడా ఈ ఇంటిపైన పన్నుగ అంతవాలుకూడా వేశారని అయన చెప్పాడు

తనకు "శౌర్య పత్ర" అవార్డు ప్రదానంపై వివాదాన్ని ప్రస్తావిస్తూ క్విట్ ఇండియా పోరాటం సందర్భంగా రహస్యంగా తాను చేసిన కృషికి గుర్తింపుగా తనకు ఆ అవార్డు బహుకరించడం జరిగిందని అన్నాడు.

బీహార్‌లో కాంగ్రెసు ఓటమికి పలు కారణాలను వివరించినందునవే తనపై వ్యక్తిగత విమర్శలకు వారు పూనుకున్నారని అయన తెలిపాడు.

హరిజన హాస్టళ్ళలో స్కాటింగ్, గైడింగ్
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 17

రాష్ట్రంలోని హరిజన హాస్టళ్ళలో స్కాటింగ్, గైడింగ్ ప్రవేశపెట్టుటకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి ఇచ్చిన హామీకి లోక్సభ హెడ్ క్వార్టర్సు, కమిషనర్ డా॥ ఆర్. యం. మనోహర్ కృతజ్ఞత తెల్పారు

శ్రీ మనోహర్ గత బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలుసుకొని ఈ విషయంలో వివరణ కోరారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వారు తెలిపారు.

అండీ గ్రోమికోతో గుజ్రాల్ చర్చలు

మాస్కో ఏప్రిల్ 17

సోవియట్ విదేశాంగ మంత్రి అండ్రి గ్రోమికోను నిన్న ఇక్కడ భారత రాయబారి శ్రీ ఐ. కె. గుజ్రాల్ కలుసుకొని 75 నిముషాలపాటు చర్చలు జరిపాడు.

ఏప్రిల్ 25 నుండి జరగనున్న గ్రోమికో పర్యటనమరూర్చి వారు చర్చించారు భారత పరిణామాలను కూడా వారు సమీక్షించారు.

సాంప్రదాయకమైన సౌహార్ద పూరిత వాతావరణంలో ఈ చర్చలు జరిగాయి ఉభయ దేశాల మధ్య సహకారాన్ని, పరస్పర గౌరవమును పటిష్టపరచుట చేసేందుకు గ్రోమికో పర్యటన దోహదం చేయగలదని రెండు పక్షాలవారు అభిప్రాయపడ్డారు

శ్రీ గుజ్రాల్ వెంట భారత రాయబార కార్యాలయంలోని డాక్టర్ జె యస్ జేజా. యస్. కె అరోరా వున్నారు.

జనవరిలో ప్రధాన్ మంత్రి గురించి చర్చలలో ప్రస్తావనకు రాలేదు గత ప్రభుత్వము అనుసరించిన విదేశాంగ విధానం కొనసాగుతుందని భారత రాయబారులు చేసిన ప్రకటనలను మాత్రం శ్రీ గుజ్రాల్ ప్రస్తావించాడు 1960 ప్రాంతంలో శ్రీ మొరార్జి దేశాయ్‌ని కలుసుకున్నప్పటి జ్ఞాపకాలను శ్రీ గ్రోమికో ప్రస్తావించాడు.

గ్రామీణ ప్రాంతాలకు డాక్టర్లు
శ్రీ రాజ్‌నారాయణ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 17

రోగాలతో పతమతమయ్యే మా వాళ్ళకి సేవచేయడానికి గాను గ్రామీణ ప్రాంతాలకు తరలి వెళ్ళవలసిందిగా కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ మొన్నడాక్టర్లకు విజ్ఞప్తి చేశాడు

డాక్టర్లు సామాజిక బాధ్యత తో జాతీయ సర్దుబాటాన్ని సమ్మిళితం చేయాలని అయన అన్నాడు

1976 వ సంవత్సరానికి సంబంధించిన డాక్టర్ బి సి రాయ్ వేషనల్ అవార్డు 1974 75 76 సంవత్సరాలకు చెందిన హరిజన్ ఆశ్రమ ఆలయానికి రిలేర్చ్ అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై విధంగా అన్నాడు.

మంచి వైద్య చికిత్సా సౌకర్యాలను కల్పించే నిమిత్తం గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్యను పెంపు చేయాల్సిన అవసరత ఎంతైనా వుందని ఆయన నొక్కి చెప్పారు.

వాటిని నిర్వహించడానికి అర్హులైన వైద్యులు ముందుకు వస్తానన్నఅశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

విద్యుత్‌బోర్డుకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 17

విద్యుత్‌ను దొంగతనంగా వినియోగించిన కారణంతో పంపు సెట్లకు లోబడిన విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరించి వలసిందిగా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. మాధవరెడ్డి నిన్న విద్యుత్ బోర్డును ఆదేశించారు.

43 మంది వ్యవసాయదారులు రిట్ పిటిషన్లను అనుమతిస్తూ ఆ వ్యవసాయదారుల పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరించి వలసిందిగా కోర్టు ఆదేశించింది.

సంజయ్ రాక సందర్భంగా చేసిన ఖర్చుపై విచారణ

హైదరాబాద్, ఏప్రిల్ 17

శ్రీ సంజయ్ గాంధీ కొత్తగూడెం పర్యటనసందర్భంగా సింగరేణి బొగ్గుగనుల యాజమాన్యం డబ్బు ఖర్చు చేసిందని, దీనిపై విచారణ జరపాలని జనతా పార్టీ నాయకులు శ్రీ బంగారు లక్ష్మణ్ నిన్న సూచించారు.

యంగ్ ప్రకటనకు అమెరికా ఖండన
దక్షిణాఫ్రికాకు సంజాయిషీ

వాషింగ్టన్, ఏప్రిల్ 17

దక్షిణాఫ్రికా శ్వేతజాతి ప్రభుత్వం "చట్టవిరుద్ధమైనదనీ" ఐ. రా. స లో అమెరికా ప్రతినిధి అండ్రూయంగ్ ప్రిగో చేసిన ప్రకటనతో కార్టర్ ప్రభుత్వం కలవరపడింది. అండ్రూ వైఖరిని ఖండించింది

"దక్షిణాఫ్రికా ప్రభుత్వం చట్టవిరుద్ధమైన దనడం సరికాదు" అని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టం చేశారు.

దక్షిణాఫ్రికా పట్ల ఇలాంటి వైఖరి "పొరపాటు" అని యంగ్‌ను విదేశాంగ మంత్రి సైరస్‌వాన్స్ మందలించినట్లు తెలిపారు. యంగ్ ప్రకటనపై దక్షిణాఫ్రికా సంజాయిషీకై డిమాండ్ చేసింది. విదేశాంగ శాఖ ప్రకటనను దక్షిణాఫ్రికాకు పంపుతున్నామని ఆ ప్రతినిధి తెలిపాడు.

యంగ్ చేసిన అనేక ప్రకటనలు వివాదాస్పదమయ్యాయి. ప్రభుత్వం అయనను రాజీనామా అడగడం ఇదే ప్రథమం.

యస్. యస్. ఓ. చింతలగూడ పాఠశాలల దుస్థితి
నివారణ చర్యలకై ముగ్గురు శాసనమండలి సభ్యుల విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఏప్రిల్ 17

నిజామాబాద్ జిల్లా యస్. యస్ ఓ హైస్కూల్. శ్రీ కాకుళం జిల్లాలోని చింతలగూడ ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలల పరిస్థితి యిప్పటికే చాలా అధ్వాన్నంగా వున్నందున ఆ పాఠశాలల వ్యవహారాలపై విచారణ జరిపే నిమిత్తం ఒక స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్‌ను పంపాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంవల్ల ఎటువంటి ప్రయోజనం వుండదని శాసన మండలి సభ్యులు శ్రీయుతులు యం. బాల కృష్ణప్పా, డి. శివరామాజు, యం. జె మాణిక్యారావులు యిక్కడ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

యాజమాన్యం అవకతవకలు. యాజమాన్యంతో స్థానిక అధికారుల కుమ్మక్కు బహిర్గతం చేయబడ్డాయని, పలితంగా శ్రీమతి సహజాదేవి మృతి చెందారని వారు పేర్కొన్నారు.

అధికారుల కుమ్మక్కుకు నిరసనగా సహజాదేవి మృతికి విచారం వ్యక్తం చేస్తూ యస్. యస్. ఓ. హైస్కూలు ఉపాధ్యాయులు ఈ నెల 14 నుండి అమరణ నిరాహారదీక్ష ప్రారంభించారని వారు తెలిపారు.

పరిస్థితి చాలా తీవ్రంగా వుందని ప్రతి అవాంఛనీయ సంఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు అన్నారు

ఈ సందర్భంగా శాసన మండలి విద్యామంత్రి యిచ్చిన హామీని గుర్తు చేస్తూ యస్. యస్. ఓ హైస్కూలు సమస్యలపాలిటీకి చింతలగూడ ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలను భద్రపరి ఎంచాయితీ సమితికి వెంటనే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ పాఠశాలలో టీచర్లకు తమ సంఘీభావాన్ని వ్యక్తంచేసి ఇబ్బందులకు గురైన అ టీచర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంవహించి సక్రమ చర్య తీసుకోకుండా వుండటాన్ని నిరసించవలసిందిగా వారు రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ విజ్ఞప్తి చేశారు.

సి.ఎఫ్.డిలో చేరిక

బొంబాయి ఏప్రిల్ 17

మహారాష్ట్ర మాజీ మంత్రి శ్రీ రాజారామ్ బాపు పటేల్ జనతాప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరారని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.



రు 10 000/- విలువైనబహుమతులుగెలవండి! ఎంట్రీ ఫీ లేదు

రు 10000/- విలువైన టెలివిజన్, స్కూటర్, ట్రాన్సిస్టర్లు, అధునాతనమైన చీరలు, వాచ్, కెమేరా మొదలైనవి ఫ్రీ కంటెస్టు ద్వారా గెలవండి. ఇది పాపులారిటీ కోసం మాత్రమే.

ప్రశ్న: ఈ కాళీ చదరపు గళ్ళను 6 (ఆరు) నుండి 14 (పదునాలుగు) వరకు ఒక అంకె ఒకసారి మాత్రమే వుపయోగించి ఎటు కూడినా మొత్తం 30 (ముప్పది) వచ్చునట్లు పూర్తి చేయాలి. ముగింపు తేదీ. 1 5 77. జవాబు: మీ జవాబులు పాదాకాగితంపై ఇంగ్లీషు లేక హిందీలో వ్రాసి, మీ పూర్తి అడ్రసు, పిన్‌కోడ్‌తో పంపండి ఒక కుటుంబం ఒక జవాబే పంపాలి. ప్రతి ఎంట్రీదారుడు కంటెస్టు నియమ నిబంధనల ప్రకారం బహుమతి పొందగలడు. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది — చట్టబద్ధమైనది. డిస్ప్లేలో ఉన్నట్లుగా తరహాలోనే టేబిల్ చేయబడిన మొదట చేరిన ఎంట్రీకి రు 100/- లు మరియు రిస్టు వాచీ బహుమతివ్వబడును. వివరాలకు అడగండి.

The Advertisement Manager
SANYO SALES
F F-8, Patparganj Road, Delhi-51.

మీరు ఉద్యోగంనుండి విరమించాక ఇతరులపై ఆధారపడనవసరంలేదు!

ఆంధ్రా బ్యాంక్ వారి సరికొత్త సంరక్ష డిపాజిట్ పథకంలో చేరండి!

మీరు రిటైరయ్యాక కూడా స్వయంగా సంపాదించండి!

మీరు రిటైరయ్యాక కేవలం మీకు లభించే కొద్ది పెన్షను మొత్తంతో జీవితం కొనసాగించడం ఎలాగనే చింత మీకెప్పుడవసరం లేదు! ఆంధ్రా బ్యాంక్ వారి సంరక్ష డిపాజిట్ పథకం ద్వారా మీకు ప్రతినెలా అదనపు ఆదాయం లభిస్తుంది.

ఇంకనై మీరేమీ శ్రమపడనవసరం లేదు! మీ జీతం నుండి కొంత మొత్తాన్ని ఆదా చేస్తే చాలు!

మీరు ఈ పథకంలో నెలకు రూ. 25, రూ. 50, రూ. 75 లేదా రూ. 100లను 84, 96, 108, లేదా 120 నెలలకు డిపాజిట్ చేయవచ్చు. పై మొత్తాలను, కాలాలను మీ ఇష్టానుసారం నిర్ణయించుకోవచ్చు.

మీరు నిర్ణయించుకున్న కాలపరిమితి ముగిసిన వెంటనే మీకుగాని, మీ కుటుంబానికిగాని, మీ వారసులకుగాని ఈ నెలసరి ఆదాయం లభిస్తుంది.

మీరు మొదట నిర్ణయించుకొనే కాలాన్ని, మొత్తాన్ని బట్టి, మీకు లభించే నెలసరి ఆదాయం రూ. 25.40 నుంచి రూ. 172.10 వరకు ఉంటుంది.

ఆంధ్రా బ్యాంక్ వారి సంరక్ష డిపాజిట్ పథకం—మీ భావి జీవితానికి బాసటగా నిలిచే ఈ పథకంలో మీరు వెంటనే చేరండి!

ఆంధ్రా బ్యాంక్
ప్రజావసరాలకై పాటుపడేది

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ & సెంట్రల్ ఆఫీస్:
సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500 001
ఒ. స్వామినాథ రెడ్డి
చైర్మన్

KIRON/AB/7-77 TL

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
[50] ఫా ౨. T. U.
స్కీము నెం. 175/77

(ఆంధ్రప్రదేశ్ మోటారువాహనముల రూల్సు 1964 యొక్క 315వ రూలు)

సమర్థవంతమైన యాక్షమైన లాభకారియైన, వ్యవస్థమైన పద్ధతులలో పనువ్యయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ కింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఏరియా/రూటులకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II కింది తెలియజేయబడినట్లుగా ఇందు విమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారు చేసినది ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68 సి లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ కింద తెలియజేస్తున్నాం.

షెడ్యూలు I

1. వంకల్పించిన స్కీముకు సంబంధించి, ఏరియా లేక రూటు.
   ఎ) కదిరి - అనంతపురం
   బి) కదిరి - నల్లమడ
   సి) కదిరి - రెక్కమాను

షెడ్యూలు II

1. రూటు (బయలుదేరు కేంద్రం మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు).
   ఎ) కదిరి - అనంతపురం వయా మొహమ్మదాబాద్ తుమ్మల 49 కి మీ
   బి) కదిరి - నల్లమడ (వయా) రెడ్డివల్లి వంకరగుంట 40 కి మీ)
   సి) కదిరి - రెక్కమాను (వయా) గండ్ల పెంట 19 కి మీ)
2. ఏరియా బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్లయొక్క పేర్లు.
3. పట్టణ సర్వీసా లేక సబర్బన్ సర్వీసా లేక రెండూనా. — సబర్బన్ సర్వీస్ నైజి కారేజి.
4. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతర్లతో ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపదలచిన గరిష్ట మరియు కనిష్ట వాహనముల సంఖ్య.
   (ఎ) గరిష్ట సంఖ్య — 2
   (బి) కనిష్ట సంఖ్య — 1
   (సి) పైపు — సెలూన్
   (డి) కెపాసిటీ — 39 60 సీటింగ్ కెపాసిటీ
5. పూర్తిగాలేదా పాక్షికంగాగాని లేదా ఇతర్లతో ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడపదలచిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య. — దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశించబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశించబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన ఇప్పుడు నడుపుటకు సంకల్పించబడినది.

	(ఎ)	(బి)	(సి)
గరిష్ట సంఖ్య :	2	4	2
కనిష్ట సంఖ్య :	1	2	1

6. ప్రత్యేక సందర్భాలలో నడుపుకొనుటకు వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచ సంకల్పించ బడిన వాహనాల సంఖ్య. — ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా ఉంచబడును.
7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు మరమ్మత్తులకు చేయదలచిన ఏర్పాట్లు. — ప్రస్తుతం ఉన్న మరియు ఉద్దేశించబడిన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను పంచుకుంటాయి.
8. ప్రయాణీకుల సౌకర్యానికి సౌలభ్యానికి చేయదలచిన ఏర్పాట్లు. — ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారి పక్కన పెట్టిలు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అదనంగా వేసవికాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి సంకల్పించబడినది.
9. రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్సు ప్రచురణను ప్రదర్శించ సంకల్పించిన స్థానాలు మరియు హోటళ్లకు చేయదలచిన ఏర్పాట్లు. — బస్ స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలవద్ద టైము టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి.
10. ప్రయాణీకులు అదనంగా సామాగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించ బడిందా? — ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత అగేజికి అదనంగా వార్తా పత్రికల పార్శిళ్ళు వ్యక్తులు పెంచరాని పార్శిళ్ళు మరియు పోస్టులు మొదలగు వంటి అనుమతించ బడతాయి.
11. రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ యితర సమాచారమైనా.

(సం) ఆర్. ప్రభాకరరావు.
హోదా జనరల్ మేనేజరు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
రాష్ట్ర రవాణా సంస్థ

ముషీరాబాద్
హైదరాబాదు .20
తేది 28 3.77

నోటు : స్కీము ఈ దిగువవాటికి వర్తించదు

1. ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న అలాగే భవిష్యత్తులో కుదిరే అంతర్ రాష్ట్ర ఒప్పందాలతో (యం. వి యాక్టు 1939 లోని సెక్షన్ 63 3 బి కి అనుగుణంగా చేసుకొనే ఒప్పందాలు కలుపుకుని రూట్లకు సంబంధించి ఇతర రాష్ట్ర అపరేటర్లు
2. ఆంధ్రప్రదేశ్ స్టేటుకు సంబంధించకుండా అంతరా రాష్ట్ర రూట్ల నడుపుతున్నవారు.
3. ఆంధ్రప్రదేశ్ తమిళనాడు మధ్య యం వి యాక్టు 1939 సెక్షన్ 63 3 బి క్రింద కుదిరిన అంతర్ రాష్ట్ర ఒప్పందాలనుసరించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ప్రస్తుత స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు
4. ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ సర్వీసు రూట్లకు సంబంధించి ప్రస్తుతం ఉన్న స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు
5. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపాదించబడిన రూట్లలో 8 కిలోమీటర్ల దూరంలో మించని పట్టణ సర్వీసు రూట్లకు సంబంధించి భవిష్యత్తులో స్టేజి క్యారేజి పర్మిట్లు తీసుకున్నవారు మరియు—
6. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపాదించిన రూట్లలో 8 కిలోమీటర్ల దూరమునకు మించనటువంటి రూటు లేదా రూట్లకు సంబంధించి ప్రస్తుత స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : పి. రామారావు, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004. R. No. 3118/57.